


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక





సంపుటి: 4 సంచిక: 39, పేజీలు - 08

గురువారం, జూన్ 6, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## తెలంగాణలో ఇక బీజేపీనే ప్రతిపక్షమా.?

### - బీఆర్ఎస్ నేతల్ని కాపాడుకోగలదా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ చెప్పినట్లు బీజేపీ మంచి విజయాలు నమోదు చేసింది. కాంగ్రెస్ తో పోటీగా ఎనిమిది సీట్లలో విజయం సాధించింది. బీజేపీ అనుకున్న ఫలితాలను సాధించింది. అధికార కాంగ్రెస్ కూడా ఎనిమిది స్థానాలను సాధించింది. అయితే ప్రతిపక్ష బీఆర్ఎస్ మాత్రం ఎంపీ స్థానాల్లో ఉనికిని కోల్పోయింది. ఒక్కరంటే ఒక్కరూ విజయం సాధించలేదు. వచ్చే కొద్ది నెలల్లోనే బీజేపీనే ప్రధాన ప్రతిపక్షంగా మారే ప్రయత్నం చేసే అవకాశం ఉంది.

**కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ఎదిగే చాన్స్**

ప్రస్తుతం ఉన్న పాజిటివిటీని కాపాడుకుంటే బీజేపీ తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడం ఖాయంగా కనిపిస్తోందని రాజకీయవర్గాలంటున్నాయి. బీజేపీ అసెంబ్లీ ఎన్నికలకు ఆరేడు నెలల ముందు కూడా అత్యంత బలంగా ఉంది. కాంగ్రెస్ బలహీనంగా ఉంది. పోటీ బీఆర్ఎస్, బీజేపీ మధ్యనే జరుగుతుందన్న అభిప్రాయం కూడా వినిపించింది. అయితే బీజేపీ పెద్దలు తీసుకున్న కొన్ని అనూహ్య నిర్ణయాల వల్ల బీజేపీ వెనుకబడిపోయింది. కాంగ్రెస్ ఒక్క సారిగా ముందుకు వచ్చింది బండి సంజయ్ ను మార్చేయడం కవితను ఎన్నికలకు ముందు అరెస్టు చేయకపోవడం వంటివి దెబ్బతీశాయని బీజేపీ నేతలు భావిస్తూ ఉంటారు.

**అసెంబ్లీ కంటే పార్లమెంట్ ఎన్నికల్లో పుంజుకున్న బీజేపీ**

అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించింది. ఎనిమిది స్థానాల్లో గెలిచింది. పదహారు శాతానికిపైగా ఓటు బ్యాంక్ సాధించింది. పార్లమెంట్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ తో పోటీ పడి ఓటు బ్యాంక్ తెచ్చుకుంది. కాంగ్రెస్ పార్టీకి నలభై శాతం ఓట్లను సాధిస్తే బీజేపీ 36 శాతం ఓట్లను సాధించింది. అందుకే ప్రజాతీర్పును గౌరవించి అసలైన ప్రతిపక్ష పార్టీగా వ్యవహరించి వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తిరుగులేని శక్తిగా మారాలన్న లక్ష్యంతో బీజేపీ ఉంది. ప్రస్తుతం జరిగింది లోక్ సభ ఎన్నికలు కాబట్టి జాతీయ స్థాయి అంశాలు, మోడీ హవా కీలకంగా మారాయని అదే అసెంబ్లీ స్థానాలకు వచ్చే సరికి సీన్ మారిపోతుందని చెబుతున్నారు. అందుకే అసెంబ్లీకి కూడా బీజేపీ కేపబుల్ అనిపించేలా పార్టీని తీర్చిదిద్దాలని అనుకుంటున్నారు.

**చేరికల్ని ప్రోత్సహిస్తారా.?**

భారతీయ జనతాపార్టీ క్రమంగా బలపడుతోంది. రాష్ట్ర విభజన తరవాత జరిగిన ఎన్నికల్లో టీడీపీతో పొత్తు పెట్టుకుని ఐదు చోట్ల గెలిచింది.తర్వాత టీడీపీ పూర్తిగా

6లో ▶

## ఇండి కూటమి నేతల కీలక భేటీ

### - సోనియా సహా 33 మంది హాజరు

- ఖర్గే నివాసంలో కూటమి పార్టీల నేతల సమావేశం
- ఎన్నికల ఫలితాలు మోదీకి వ్యతిరేకంగా వచ్చాయన్న ఖర్గే
- మోదీ నైతికంగా ఓడిపోయారని వ్యాఖ్య



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటు కోసం ప్రయత్నాలు సాగుతున్నాయి. ఎన్డీఏకి స్పష్టమైన మెజారిటీ ఉండడంతో ఆ కూటమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు, ఇండి కూటమి నేతలు కూడా సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే నివాసంలో ఇండి కూటమిలోని పార్టీ నేతల సమావేశం జరిగింది. తమ ఇండియా కూటమిలోకి కొత్త పార్టీలను ఆహ్వానిస్తున్నామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించామని, కూటమిలోని పార్టీలు అన్నీ కలిసి కట్టుగా ఎన్డీఏపై పోరాడారని అన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు మోదీకి వ్యతిరేకంగా వచ్చాయన్నారు. నైతికంగా ప్రధాని

6లో ▶

## బీజేపీ విజయానికి కేసీఆరే కృషి చేసారు

### - సీఎం రేవంత్ కీలక కామెంట్స్

- బీఆర్ఎస్‌కు బూడిదేనంటూ రేవంత్ విమర్శలు
- బీజేపీని దేవుడు కూడా క్షమించలేదు
- ఫలితాలు సంతృప్తినిచ్చాయని వ్యాఖ్య



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై స్పందిస్తూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు తెలంగాణ సీఎం, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో వంద రోజుల్లో గ్యారెంటీలను అమలు చేశామని సీఎం రేవంత్రెడ్డి అన్నారు. కాంగ్రెస్ప్రభుత్వ పాలన నచ్చితే ఓటు వేయాలని లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలను అడిగామని తెలిపారు. అందుకే రాష్ట్రంలో 8 మంది కాంగ్రెస్ఎంపీ అభ్యర్థులు గెలిచారని హర్షం వ్యక్తం చేశారు. వంద రోజుల కాంగ్రెస్ పాలన తర్వాత 41 శాతం ఓట్లు కాంగ్రెస్కు పడ్డాయని రేవంత్ తెలిపారు. అసెంబ్లీ ఓట్ల శాతం కంటే ఎక్కువగా లోక్‌సభ ఎన్నికల్లో వచ్చాయని పేర్కొన్నారు. కాంగ్రెస్పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని వ్యాఖ్యానించారు. 8 ఎంపీ సీట్లు గెలిపించిన కాంగ్రెస్నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. 2019లో 3 సీట్లు ఉంటే ఇప్పుడు ఆ మూడు కాస్త 8 ఎంపీ సీట్లుగా మారాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇక, ప్రతిపక్ష బీఆర్ఎస్ ఏడు సీట్లలో డిపాజిట్లు కోల్పోయిందని సీఎం రేవంత్రెడ్డి ఎద్దేవా చేశారు. 7 సీట్లలో బీజేపీను గెలిపించి బీఆర్ఎస్నేతలు అవయవదానం చేశారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బీఆర్ఎస్నుంచి బలహీన అభ్యర్థులను బరిలోకి దింపి బీజేపీ నేతల గెలుపు కోసం కేసీఆర్కృషి చేశారని రేవంత్ ఆరోపించారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌కువచ్చిన 22 ఓట్ల శాతాన్ని ఈ ఎన్నికల్లో బీజేపీకి బదిలీ చేశారని ఆరోపించారు. 2001 నుంచి 2023 వరకు సిద్దిపేటలో బీఆర్ఎస్‌కు మెజార్టీ వచ్చిందన్న రేవంత్ రెడ్డి.. సిద్దిపేటలో

6లో ▶

## ఎన్డీఏ పక్షనేతగా నరేంద్ర మోదీ ఏకగ్రీవం

- ఢిల్లీలో మోదీ నివాసంలో ఎన్డీయే సమావేశం
- చంద్రబాబు, నితీష్, పవన్ సంతకాలు
- మోదీ సమర్థ నాయకత్వంలో ప్రపంచ శక్తిగా ఎదుగుతుందని ధీమా

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశంలో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెల్లడి కావడంతో ఇక కొత్త ప్రభుత్వం కొలువుదీరడమే తరువాయి కానుంది. దీనికోసం అటు అధికార ఎన్డీఏ కూటమి ఇటు ప్రతిపక్ష ఇండియా కూటమి వేగంగా పావులు కదుపుతున్నాయి. ఎన్డీఏ కూటమికి సంపూర్ణ మెజార్టీ ఉండగా ఎవరైనా ఎన్డీఏ కూటమి పార్టీలు తమ కూటమిలోకి వస్తాయేమో అని ఇండియా కూటమి ఆశిస్తోంది. ఈ క్రమంలోనే ఎన్డీఏ కూటమి నేతలతో ఢిల్లీలోని నరేంద్ర మోదీ నివాసంలో కీలక భేటీ నిర్వహించారు. ఈ భేటీ తర్వాత ఎన్డీఏ పక్షనేతగా నరేంద్ర మోదీని మరోసారి కూటమి నేతలు ఎన్నుకున్నారు. ఇక రాష్ట్రపతిని కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజ్ఞప్తి చేయనున్నారు. ప్రధాని నివాసంలో దాదాపు

6లో ▶



## వైఎస్ఆర్‌సీపీ ముందు అనేక సవాళ్లు

### - లీడర్, క్యాడర్‌ని నిలుపుకోవడం కష్టమే

**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఊహించని పరాజయం ఆ పార్టీకి అనేక సవాళ్లను తెచ్చి పెట్టనున్నాయి. ముందుగా పార్టీ నేతలకు ధైర్యం ఇవ్వాల్సి ఉంది. గత ఐదేళ్లుగా జరిగిన పరిణామాలతో వైసీపీ లీడర్లు అధికార పక్షానికి టార్గెట్ అవుతారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ నేతలు తీవ్ర సమస్యలు ఎదుర్కొన్నారు. వ్యాపారాలను కూడా మూసివేసుకోవాల్సి వచ్చింది. ఇలా వందల మంది ఉన్నారు. కొంత మంది పార్టీలు మారిపోయారు. చాలా మంది

6లో ▶



## ఇండియా కూటమి అధికారం చేపడుతుందని అర్థంలేని మాటలు

- కేంద్రంలో ఐదేళ్లు సంపూర్ణంగా సంకీర్ణ ప్రభుత్వం ఉంటుందని ధీమా
- మోదీని తెలంగాణ ప్రజలు ఆశీర్వదించారన్న ఈటల రాజేందర్
- సొంత సీటు మల్కాజ్‌గిరి, సొంత నియోజకవర్గం పాలమూరులో రేవంత్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పారని వ్యాఖ్య



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చంద్రబాబు, నితీశ్‌ను కలుస్తామని ఇండియా కూటమి అధికారం చేపడుతుందని రేవంత్ రెడ్డి అర్థంలేని వెకిలి మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు, నితీశ్‌లు బీజేపీతో పొత్తు పెట్టుకొని ఎన్నికల్లో పోటీ చేశారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అలాంటప్పుడు వారిని కలుస్తామని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలో ఐదేళ్లు సంపూర్ణంగా సంకీర్ణ ప్రభుత్వం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీకి బీజేపీయే ప్రత్యామ్నాయమని ఓటర్లు తీర్పు చెప్పారన్నారు. లోక్ సభ ఎన్నికల్లో యావత్ తెలంగాణ మోదీ మూడోసారి ప్రధాని కావాలని బీజేపీకి ఓటు వేశారన్నారు. బీజేపీ అభ్యర్థులను నిండు మనసుతో ఆశీర్వదించారన్నారు. అసెంబ్లీ కంటే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంకు 35 శాతానికి పెరిగిందన్నారు. మల్కాజ్‌గిరి తన సీటు మహబూబ్ నగర్ తన సొంత నియోజకవర్గమని విర్రవీగిన సీఎం రేవంత్ రెడ్డికి ఈ రెండు నియోజకవర్గాల ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. ప్రజలతో సీఎం ఛీకొట్టించుకున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం సహాయ సహకారాలు

6లో ▶

## 'గ్రూప్-1' పరీక్ష యథాతథం

### - వాయిదాకు హైకోర్టు నిరాకరణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ముందుగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారమే జరుగనుంది. గ్రూప్-1 పరీక్ష వాయిదా వేయడానికి హైకోర్టు నిరాకరించింది. పరీక్ష నిర్వహణకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిందని, ఈ సమయంలో పరీక్ష వాయిదాపై నిర్ణయం తీసుకోలేమని స్పష్టంచేసింది. పిటిషనర్లు ఇచ్చిన వినతిపత్రాన్ని పరిశీలించి, దీనిపై టీజీపీఎస్సీ తుది నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ పిటిషన్‌పై విచారణను ముగించింది.

6లో ▶

## నైరుతి ఎఫెక్ట్.. హైదరాబాద్‌లో భారీ వర్షం

- హైదరాబాద్‌లో గంట పాటు భారీ వర్షం
- ఏపీ, తెలంగాణలో విస్తరిస్తున్న నైరుతు రుతుపవనాలు
- రానున్న 3 రోజులూ ఈ జిల్లాల్లో భారీ వర్షాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరంలో మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండగా సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. బుధవారం సాయంత్రం నుంచి నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములతో పలు ప్రాంతాల్లో జోరు వాన పడింది. మాదాపూర్, మియాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్, లింగంపల్లి, కూకట్‌పల్లి, ఎర్రగడ్డ, పంజాగుట్ట, ఖైరతాబాద్, లక్డీకపూల్, ట్యాంక్ బండ్, లిబర్టీ, హిమాయత్ నగర్, బషీర్‌బాగ్, నాంపల్లి, అబిడ్స్, పాతబస్తీ,

6లో ▶

## లోక్‌సభ రద్దు

### - రాష్ట్రపతి ముర్ము నోటిఫికేషన్ జారీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 17వ లోక్‌సభను రద్దు చేశారు. ప్రస్తుత లోక్‌సభను రద్దు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలోని కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం సిఫారసు చేసింది. ఆ వెంటనే మోదీ తన రాజీనామాతో పాటు మంత్రివర్గ రాజీనామా పత్రాలను రాష్ట్రపతిని కలిసి నేరుగా కలిసి సమర్పించారు. రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలుపుతూ, కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంతవరకూ ఆపద్ధర్మ ప్రధానిగా

6లో ▶

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



**రాయికల్ (ప్రశ్న న్యూస్ )** రాయికల్ మండలం కిస్టంపేట గ్రామంలో బుధవారం రోడ్డు ప్రమాదం జరిగింది యువకుని బొలెరో వాహనం ఢీకొట్టడంతో సదరు యువకుడు స్పాట్లోనే మృతి చెందాడు. మృతుడి తలకు బలమైన గాయాలు కావడంతో రక్తస్రావరం తీవ్ర రక్త స్రావం జరిగి అక్కడక్కడే మృతి చెందాడు మృతి చెందిన యువకుడు మండలంలోని చింతలూరు గ్రామానికి చెందిన హాయిగా గుర్తించారు.

## సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే జై కొట్టిన దేశ ప్రజానీకం

- ఇండియా కూటమిదే అసలైన గెలుపు
- తెలంగాణలో విజయం సాధించిన కాంగ్రెస్ ఎంపీలకు శుభాకాంక్షలు
- ఓయు జేఏసీ బహుజన విద్యార్థి సంఘాలు



**ఓయూ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 8 ఎంపీ సీట్లు సాధించిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ– దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ – ఇండియా కూటమి ఎంపీ అభ్యర్థులు సాధించిన విజయమే నిజమైన గెలుపుగా పేర్కొన్నారు.ఇటు తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ, ప్రజల అభిమానాన్ని చూరగొన్నదన్నారు. ఓటు బ్యాంక్ ను సైతం కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో పెంచుకోవడం ప్రజల్లో కాంగ్రెస్ పాలన పట్ల అభిమానానికి నిదర్శనం అన్నారు. దేవుడు పేరు చెప్పి ఓట్లు దండుకోవాలని చూసిన బీజేపీ పార్టీకి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సైతం తగిన బుద్ధి చెప్పి ఓడించారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కావాలనే అత్యధిక యువత తమ ఓటుతో మెజారిటీ సీట్లు గెలిపించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా వచ్చిన కోలపూరి చంద్రశేఖర్ టి ఎస్ పి పులిగంటి సురేష్ మాట్లాడుతూ తెలంగాణ లో 8 లోక్ సభ సీట్లు సాధించి, గెలుపు కోసం శ్రమించిన సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఓయూ ఆర్ట్స్ కాలేజ్ వద్ద స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నాము. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో కేంద్రంలో సైతం కాంగ్రెస్ అధికారం చేపట్టే శుభ పరిణామాలు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గజరాజు జోషి, వేణు, శంకర్, కుమార్, భాస్కర్, శ్రీనివాస్, ప్రశాంత్, మహేష్, అంజి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు



**మంథని (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి ఎంపీ గా గెలుపొందిన సందర్భంగా ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణ సంచాలు కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సూచన ఆదేశానుసారం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి అన్ని విభాగాల నాయకులు గ్రామ గ్రామాన ప్రచారం చేసి ముత్తారం మండలం నుంచి 4000 పైచిలుకు భారీ మెజార్టీ రావడం జరిగింది పెద్ద పెల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో మంథని అసెంబ్లీ నియోజకవర్గము నుంచి అత్యధిక మెజార్టీ రావడం అందరి కృషి ఫలితమేనని నాయకులు అన్నారు ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యుడిగా గెలిచిన వంశీకృష్ణ గెలుపులో ముఖ్య భూమిక పోషించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి వారి సోదరులు దుదిల్ల శ్రీనుబాబు ప్రత్యేక అభినందనలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షకనీ అభినందించిన ఆర్డిఓ హనుమ నాయక్



**మంథని (ప్రశ్నన్యూస్)** మంథని మున్సిపల్ పరిధిలోని మంథని పట్టణానికి చెందిన పర్యావరణ పరిరక్షకుడు, అనేక మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతూ, తన స్వంత ఖర్చులతో రోడ్డుకు ఇరువైపుల ఖాళీ స్థలములలో అనేక మొక్కలు నాటి వాటిని పరిరక్షిస్తున్న గట్టు కృష్ణమూర్తి ని మంథని ఆర్డీవో హనుమ నాయక్ అభినందించారు. ఇట్టి కార్యక్రమములో డీ ఏ వో తూము రవీందర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొనారు.

## పాలేరు హత్యకు కారకులెవరు?



**మంథని ( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో మంథని నియోజకవర్గం గత ఏడు సంవత్సరాలుగా హాట్ టాపిక్ గా మారింది. అయితే ముత్తారం మండలంలోని సీతంపేట గ్రామంలో గత 07 సంవత్సరాల క్రితం జరిగిన జరిగిన దారుణ హత్యకు ఇప్పటికీ ఆధారాలు లేవు. ఆచూకీ తెలుసుకునే అధికారులు లేరు. వివరాల్లోకెళ్తే పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం సీతంపేట గ్రామంలో జరిగిన హత్య మరోకసారి హాట్ టాపిక్ మారింది. నిన్న జరిగిన పోచమ్మ కొలుపులో అందరు చర్చించుకునే అంశం పాలేరు హత్య గురించే.వివరాల్లోకి వెళ్తే ముత్తారంలో పాలేరు హత్య అనేది అప్పట్లో మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఖమ్మంపల్లి గ్రామ పంచాయితీలోని శుక్రవరంపల్లికి చెందిన రాములు అనే వ్యక్తి సితంపేటలోని ఒక కుటుంబం దగ్గర పాలేరు పని చేస్తూ భార్య, పిల్లలను పోషించుకుంటున్న కొడారి రాములు అనే యువకుడి మరణానికి ఇప్పటికీ ఆధారాలు లేవు.. కారణాలు లేవు.. ఇది హత్యనా...? లేక ఆత్మ హత్యనా...? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేసిన కూడా దీనికి సమాధానం లేదు. అయితే అధికారులు మాత్రం అనుమనస్పద మృతిగా పరిగనించడంతో అనేక దినపత్రికలలో వార్తలు వచ్చిన కూడా, గ్రామస్థులు మాత్రం హత్య చేశారేమో అని అనుమానాలు వ్యక్తం చేస్తున్న పరిస్థితి. ఎన్నో కేసులను గంటల్లో చేదించిన తెలంగాణ పోలీసులు సీతంపేట పాలేరు హత్యను ఇప్పటికి చేదించకపోవడంతో గ్రామంలో చర్చకు దారితీసింది. దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమా..? లేక అధికారులు ప్రలోభాలకు లొంగడమే దీనికి సంకేతమా.? అని గ్రామ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. ఈ హత్యకు కారకులైన వారు రాజకీయ నాయకులా.? రాజకీయ నాయకులు ప్రేరేపించిన రౌడీలా? లేక ఏమైనా కారణాలు ఉన్నాయా.? అయితే మంథని నియోజక వర్గంలో జాడి కవిరాజు, మంథని మధుకర్, ఇలాంటి హత్యలు జరిగిన నేపథ్యంలో మీడియాలో ఆ వార్తలు హైలెట్ అయిన నేపథ్యంలో ఒక సీతంపేటలో జరిగిన హత్యని ఎందుకు ఫోకస్ చేయలేదన్న అంశంపై అనేక ఆలోచనలు అనుమానాలు ప్రజల మనసులో తిరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, పోలీసులు ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకొని కేసులో పురోగతి సాధించి, పెద కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## పచ్చని చెట్లని పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

- శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి డివిజన్ లోనీ కార్పొరేటర్ వార్డ్ కార్యాలయంలో మదర్ సేవ సమితి సోషల్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ చేతుల మీదుగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణంపై అవగాహన కల్పించాలనే సంకల్పంతో కరపత్రాలను డోర్ స్టికర్స్ ను ఆవిష్కరించారు.ఈ సందర్బంగా కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రకృతిని ప్రేమించే సంస్కృతి మనది మానవునికి ప్రకృతియే ప్రథమ గురువు చరాచర సృష్టియే ప్రకృతి తల్లి, తండ్రి, గురువు దైవాలుగా పూజించే సంస్కృతి మనది వారి ఆగ్రహానికి గురి అయితే మనుగడకు భవిష్యత్తుకు ఆటంకాలు తెచ్చి పెట్టుకున్నట్టే అని అన్నారు. ముఖ్యంగా పారిశ్రామీకరణ వలన వ్యర్థ పదార్థాల విడుదల ప్లాస్టిక్ తయారీ అధికమౌతుంది ఇకనుండి అయిన ప్లాస్టిక్ వాడకాన్ని మనం తగ్గించినట్లయితే పర్యావరణాన్ని కాపాడిన వారమవుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ సేవాసమితి సోషల్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ బద్దం కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాంబాబు, సీనియర్ నాయకులు లింగారెడ్డి, రమేష్, ప్రభాకర్ రెడ్డి, శివ బాలరాజ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మంథని ప్రజానీకానికి.

### గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు .



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని నియోజకవర్గం లని 9 మండలాల ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ. మన అధినేత ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు యువ నేత దుద్దిళ్ల శ్రీను బాబు నాయకత్వంలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గెలుపు కోసం ఎర్రటి ఎండను కూడా లెక్క చేయకుండా ఇద్దరు అన్నదమ్ములు రామలక్ష్మను లాగా కష్టపడి ఆయన గెలుపును భుజస్కందాలను వేసుకున్న దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలోని ప్రజలందరు భారీ మెజారిటీ అందించిన మంథని నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్,సోషల్ మీడియా,బ్లాక్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు,అభిమానులకు. మేధావులు. కళాకారులు. కార్మికులు. రైతులు. జర్నలిస్టులు. కాంగ్రెస్ పార్టీ మిత్రులు అందరికీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా మన అధినేత ప్రకటించిన అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించి. మీ ప్రేమను అభిమానాన్ని ఇలాగే కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తప్పకుండ తోడ్పాడాలి ఈ కార్యక్రమంలో మంథని మండల పార్టీ అధ్యక్షుడు ఆయిల్ ప్రసాద్ మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమాదేవి, ఒడ్నాల శ్రీనివాస్, ఎంపీపీ కొండ శంకర్, నూకల బాలయ్య, శశి భూషణ్ కాచే, పురుషోత్తం రెడ్డి, పెంద్రు సురేష్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మంథని సత్యం, బండారి ప్రసాద్, రామ్ రాజశేఖర్, కుడుదుల వెంకన్న, బూడిది శంకర్, పోల్ శివ, రవితేజ గౌడ్, మోహన్, పాల్గొన్నారు .

## మక్తా మహబూబ్ పేట్ లో బాలుడిని చంపేసిన వీధి కుక్కలు



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** నగరంలో వీధి కుక్కల దాడిలో మరో చిన్నారి ప్రాణాలు కోల్పోయాడు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ మక్తా మహబూబ్ పేట్ లో చోటుచేసుకుంది. భిక్షాటన చేస్తూ మక్తా మహబూబ్ పేట్లో ఉంటున్న కుటుంబానికి చెందిన సాత్విక్ (6) ఏళ్ల బాలుడు ఆడుకుంటూ గత రాత్రి ఇంటి నుండి బయటకు వెళ్లి కనబడకుండా పోయాడు. బాలుడి కుటుంబ సభ్యులు రాత్రి చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించిన ఆచూకీ లభించలేదు.బుధవారం ఉదయం మక్తాలోని నిర్మానుష్య ప్రాంతంలో బాలుడి మృతదేహం లభ్యం అయింది. స్థానికుల ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న మియాపూర్ పోలీసులు బాలుడి ఒంటిపై కుక్కలు దాడి చేసిన కాట్లను గుర్తించారు. పక్కనే డంపింగ్ యార్డ్ కావడంతో అక్కడ అధికంగా కుక్కలు ఉన్నాయని, వీధి కుక్కలు తరచూ ప్రజలపై దాడులు చేస్తున్నాయని, సాత్విక్ను కూడా కుక్కలు దాడి చేసి చంపి ఉంటాయని తెలిపారు.ఈ ఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వెంకటగిరి ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణ నుకలిసిన

- మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్
- ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు



**ఓజిలి ( ప్రశ్న న్యూస్)** వెంకటగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే గా కురుగొండ్ల రామకృష్ణ గెలుపొందడంతో బుధవారం వెంకటగిరిలోని ఆయన నివాసంలో ఓజిలి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు



శ్రీనివాసులురెడ్డి, మహిళా అధ్యక్షురాలు పవిత్ర రెడ్డి,తెదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద నాయుడు,కోటేశ్వరరావు,ఇంకా పలువు తెదేపా నాయకులుమర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి శుభాకాంక్షలు తెలిపిన

### ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు



**ఓజిలి ( ప్రశ్న న్యూస్)** సులూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే గా డాక్టర్ నెలవల విజయ్ శ్రీ గెలుపొందడంతో బుధవారం మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాసంలో సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ నిఓజిలితెలుగుదేశం .పార్టీ మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, మహిళా అధ్యక్షురాలు పవిత్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, తెదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్.నాయుడు, తిరుపతిపార్లమెంట్. బీసీసెల్. కార్యవర్గసభ్యులుపాడివెంకటసుబ్బయ్య, ప్రకాష్ నాయుడు, 30 బూత్ కన్వీనర్ అట్లా మల్లికార్జున్, కోటేశ్వరరావు, ఓజిలి సుష్మంత్ .కుమార్, పుల్లయ్య, భాస్కర్ఇంకాపలువుతెదేపానాయకులుమర్యాదపూర్వకంగాకలిసిపూలమాలలు వేసి శాలువాతో సత్కరించిపుష్పగుచ్చంఅందజేసిశుభాకాంక్షలుతెలియజేశారు .అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ మాట్లాడుతూ నా గెలుపుకు కృషి చేసిన మీ అందరికీ కృతజ్ఞతలు అని తెలియజేశారు . మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.

# ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**వి.వేణుకుమార్, టీ.జీ.యం.ఈ.యు.**

**రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్**





**హిమాయత్ నగర్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వం వెంటనే ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై దృష్టి సారించాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వి.వేణుకుమార్ డిమాండ్ చేసారు. బుధవారం నాడు హిమాయత్ నగర్ లోని కామ్రెడ్.సత్యనారాయణ రెడ్డి భవన్ లో గ్రేటర్ హైదరాబాద్ జిల్లా తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వీరేశ్ బాబు అధ్యక్షతన నిర్వహించిన హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అథితిగా హాజరైన వి.వేణుకుమార్ మాట్టాడుతు ఉద్యోగుల హక్కుల పట్ల గత ప్రభుత్వం అనుసరించిన అణచివేత దోరణితో ఉద్యోగుల పరిస్థితి దయానీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. అయితే రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని,అలాగే గతంలో కనివిని ఎరగని రీతిలో పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏ లను విడుదల చేస్తు కాలాయాపణ చేయకుండ వెంటనే పీఅర్సీ అమలు చేయాలని డిమాండ్ చేసారు. సమావేశానికి అధ్యక్షత వహించిన హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వీరేశ్ బాబు మాట్లాడుతు ఉద్యోగుల బకాయిల డబ్బును చెల్లించుటలో తీవ్ర జాప్యం జరుగుచున్నదని గత సంవత్సరం సరెండర్ లీవ్ ఎన్ క్యాష్ మెంట్, జీపిఎఫ్ లోన్ల బిల్లులు పాస్ అయ్యి సంవత్సరం అవుచున్నను అకౌంట్లలో నేటికి డబ్బులు జమ కాలేదని ఆవేధన వ్యక్తం చేసారు. అలాగే వైద్య విధాన పరిషత్ లో పనిచేసే ఉద్యోగులకు ప్రతినెల ఒకటవ తేదిననే జీతాల చెల్లింపులు చేయాలని కోరారు. వైద్యారోగ్య శాఖలో తక్షణమే పదోన్నతులు కల్పించాలని,తెలంగాణ వైద్య విధాన పరిషత్ ను రద్దుచేసి 010 పద్దు క్రింద జీత భత్యాల మంజూరు చేయాలని, అన్ని క్యాడర్ ల ఉద్యోగులకు 317 జీఓ అమలు చేసి పదోన్నతులు కల్పించాలని, కొత్తగా అప్ గ్రేడ్ చేసిన ఆస్పత్రులకు క్యాడర్ స్ట్రెంత్ మంజూరు చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఔవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతినెల వేతనాలు వచ్చేలా చర్యలు తీసుకోని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ జిల్లా టీ.జీ.యం.ఈ.యూ సెక్రెటరీ జగన్మోహన్ రావు మాట్లాడుతు ఐ.పీ.ఎం, ఎం ఎన్ జే క్యాన్సర్ హాస్పిటల్ లలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రమోషన్స్ ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో వివిద బ్రాంచీల నుండి హాజరైన కార్యవర్గ సభ్యులు కమ్రుద్దీన్, సరోజ, భూమయ్య, తదితరులు పాల్గోన్నారు.

# నెలవల విజయశ్రీ గెలుపు శిలాశాసనం

**- కూటమి విజయంతో**
**ఏపీకి మంచిరోజులు!**
**- రాష్టానికి పట్టిన శని విరగడైంది**
**- తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ హర్షం**



**ఓజిలి (ప్రశ్న న్యూస్)** సూళ్లూరుపేట నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ అత్యధిక మెజార్టీతో తెదేపా సునామీ సృష్టించిందని చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో నియోజకవర్గ ప్రజలు మండల ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు మా నాయకురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ కి పట్టం కట్టారని నియోజకవర్గ ప్రజలకు, ఓజిలి మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు తెదేపా సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్.చంద్రబాబు నాయకత్వంపై జగన్ అరాచక, దుర్మార్గ పాలనపై విసిగి పారేసిన ప్రజానీకం తెదేపాకు పట్టం కట్టారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ఈ ఐదేళ్లకే కాదు. ప్రజాస్వామ్యం చరిత్రలో శిలా శాసనంతో లిఖించాల్సినది అని పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ అన్నారు.నిరంకుశ పాలన, అణిచివేత పెత్తందారుల తనాన్ని ప్రజలపై ప్రజాస్వామ్యంపై చూపిస్తే ప్రజలు ఏ రకం తీర్పు ఇస్తారో తెలిసిందని ఆయన అన్నారు. ఈరోజు ఇచ్చిన తీర్పు భారతదేశ చరిత్రలో మిగిలిపోతుందని. ప్రజలు తీర్పుతో మరింత బాధ్యతతో తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ అంటేనే ప్రజలకు అండగా ఉంటుందని . సూళ్లూరుపేట నియోజకవర్గ ఓజిలి మండలం ప్రజానీకానికి, తెదేపా జేనసేన బిజెపి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం కుమార్తె సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించడంపై ఆనందం వ్యక్తం చేస్తూ ఆమెకు మండల ప్రజల తరపున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువత తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు తెదేపా సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ ఓటర్లు తిరుగులేని తీర్పు ఇచ్చారని. ఎన్డీఏ కూటమికి 163 స్థానాలకు పైగా అసెంబ్లీ స్థానాలు కట్టబెట్టి జయహో భారత్ అని జై కొట్టారు అని. ఐదేళ్ల జగన్మోహన్రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడుతూ చంద్రబాబు , సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ చల్లని పాలన అత్యవసరమని వారితోనే తోనే భవిష్యత్తు ఉంటుందని నమ్మి ఏకపక్షంగా వార్ వన్సైడ్ అన్నట్లుగా ఫలితాలు స్పష్టం చేశారని చంద్రబాబు పరిపాలనాదక్షు పాలన అనుభవం ఉన్న నాయకుడు. ప్రజల తీర్పు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ధ్యేయం, మీసత్యం జనం కోసమే. సూళ్లూరుపేట నియోజకవర్గం ప్రజలు ఈ అద్భుతమైన ప్రజా తీర్పు ఇచ్చారని భవిష్యత్ కోసం, ప్రజల సంక్షేమం కోసం, మీ కలల్ని, మీరు ఏర్పరుచుకున్న లక్ష్యాల్ని నిజం చేసే దిశలో మిమ్మల్ని నడిపిస్తుందని ఆకాంక్షిస్తూ, ఆశీర్వదిస్తూ శుభాభినందనలు తెలియజేశారు.. మీరు ప్రారంభించే ఈ కొత్త అధ్యాయంలో మీకు శుభం కలగాలని, విజయం సాధించాలని సులూరుపేట నియోజకవర్గానికి , ఓజిలి మండలానికి , ఓజిలి గ్రామానికి అభివృద్ధికి పాటుపడాలని మండలాన్ని నియోజకవర్గాన్ని నంబర్ వన్ తీర్చిదిద్ది నియోజకవర్గాన్ని జిల్లాలోని నంబర్ వన్ గా ఉంచాలని మంచి పేరు గుర్తింపు తెచ్చుకోవాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నా" అని మండల ప్రజలు తరపున ఓజిలి గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు తరపున శుభాకాంక్షలు తెలియజేశారు తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు తెదేపా సీనియర్ నాయకులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్.

## ప్రజల అందరి ఆశీర్వాదమే
# నెలవల విజయశ్రీ కి విజయం

**- మండలంలోని ప్రజలకు నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలకు**
**- ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు**
**- తెదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు**



**ఓజిలి (ప్రశ్న న్యూస్)** చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో సూళ్లూరుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి, ఉమ్మడి అభ్యర్థిగా డాక్టర్ నెలవల విజయశ్రీ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు ఆశీర్వాదమే అత్యధిక మెజార్టీతో విజయం సాధించిందని . ఈ విజయం మన కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులందరిదీ అని ఈ విజయం అంకితం. ప్రజల ఆశీర్వాదబలంతో చరిత్ర సృష్టించగలిగామని తెదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు అన్నారు . బుధవారం వెంకటరెడ్డి పాలెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎద్దల సూధకర్ రెడ్డి, వెంకటరెడ్డి పాలెం తెలుగుదేశం పార్టీ యువత తెదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు నివాసంలో ఆయన ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం తెదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కోసం కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అడ్డాగా చేయగలిగాం ,కేవలం సూళ్లూరుపేట నియోజకవర్గం లోనే కాదు, రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభంజనంతో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీతొ సీట్లు రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.దేవుడు స్క్రిప్ట్ రాస్తాడని తరచూ జగన్ మోహన్ రెడ్డి చెప్పేమాట.. ఇప్పుడది నిజమే అయ్యింది. జగన్ మోహన్ రెడ్డి నియంత పాలన నుంచి ప్రజలు మార్పు కోరుకుంటున్నారు.అందుకే చంద్రబాబు నాయుడి సుపరిపాలన ప్రజలు ఏరికోరి తెచ్చుకున్నారు. సూళ్లూరుపేట లో అనునిత్యం మన వెంట వెంటే ఉంటూ మన విజయం కోసం కృషి చేసిన మండలంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, పసుపుదళం కార్యకర్తలకు మరోసారి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నాను. భారీ మెజార్టీ తో తెలుగు దేశం పార్టీ జేనసేన బిజెపి కూటమి కి విజయం అందించిన ప్రజలందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు అన్నారు. మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుందామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మైలం జయ చంద్ర రెడ్డి,సూరి రెడ్డి, కోటేశ్వరరావు, ఓజిలి సుమంత్ కుమార్, వెంకటరెడ్డి పాలెం తెలుగుదేశం పార్టీ యువత తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ను కలిసిన

**- ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు**



**ఓజిలి ( ప్రశ్న న్యూస్)** సులూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే గా డాక్టర్ నెలవల విజయ్ శ్రీ గెలుపొందడంతో బుధవారం మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం నివాసంలోఆయనను ఓజిలి తెలుగుదేశంపార్టీమండలఅధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, మహిళా అధ్యక్షురాలు పవిత్ర రెడ్డి, ప్రధానకార్యదర్శిదాసరినిరంజన్, తెదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద నాయుడు, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య, సూరి రెడ్డి,ప్రకాష్ నాయుడు, 30 బూత్ కన్వీనర్ అట్లా మల్లికార్జున్, కోటేశ్వరరావు, ఓజిలి సుష్మంత్ కుమార్, పుల్లయ్య, భాస్కర్ ,ఇంకాపలువుతెదేపానాయకులుమర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి
# లోయలోబడిన ఆర్టీసీ బస్



**వికారాబాద్** ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనన్ని తప్పించబోయి అదుపు తప్పి లోయలోపడిన సంఘటన కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకొంది ఎస్సై స్రవంతి తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ డిపో ఆర్టీసీబస్ తొర్మమిడి నుండి కోటపల్లి వికారాబాద్ వెళుతున్న సమయంలో మండల పరిధిలోని లింగంపల్లి చౌరస్తాలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం తప్పించ బోయి కల్వర్టు మీదుగా లోయలో బోల్తా పడింది బస్సు లో ఉన్నవారికి ఎలాంటి ప్రమాదం వాటిళ్ళలేదుకానీ ఎదురాగా వచ్చిన ద్విచక్ర వాహన దారుడు కొనింటి అంజయ్య,(40) తండ్రి లాలయ్య, నివాసం కుక్కింద ధరూర్ మండలం గా గుర్తియ్యడం జరిగిందని ఇతన్ని తలకు దెబ్బతగిలి తీవ్ర రక్త స్రావం కావడంతో సమీపంలోని తాండూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మార్గ మధ్యంలో మృతి చెందారు... మృతుడి భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడాం జరిగిందని పోలీసులు తెలిపారు.

# మీర్పేట్ పీఎస్ ముందు ఆందోళన

**రంగారెడ్డి** రంగా రెడ్డి జిల్లా మీర్పేట్ వినాయక హిల్స్ మహిళా హత్య కేసులో నిందితులకు శిక్ష పడలేదంటూ మృతురాలి కుటుంబ సభ్యులు మీర్పేట్ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. హత్య జరిగి 24 గంటలు అవుతున్న ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు.కేసును తప్పుదోవ పట్టిస్తూ ముగ్గురిలో ఒకరిని మాత్రమే అరెస్టు చేయడమైందని ఆందోళన చేపట్టారు.

# కుక్కల దాడిలో బాలుడి మృతి

**మియాపూర్** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి మక్తా లో విషాదం నెలకొంది. మియాపూర్ లో భిక్షాటన చేస్తున్న కుటుంబానికి చెందిన బాలుడు సాత్విక్ (6) ఆడుకుంటూ వెళ్లి నిన్న రాత్రి నుండి కనబడకుండా పోయాడు.బుధవారం ఈరోజు ఉదయం మక్తా లోని నిర్మానుష్య ప్రాంతం లో బాలుడి మృతదేహం లభ్యం అయింది. స్థానికుల ఇచ్చిన సమాచారం తో ఘటన స్థలికి చేరుకున్న మియాపూర్ పోలీసులు, బాలుడి వొంటి పై కుక్కలు దాడి చేసిన కాట్లను గుర్తించారు. డంపింగ్ యార్డ్ కావడంతో అక్కడ అధికంగా కుక్కలు ఉన్నట్లు సమాచారం.పోలీసులు రూసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళపై యువకుడి దాడి.. పరిస్థితి విషమయం

**మేడ్చల్** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి గండి మైసమ్మ దగ్గర మహిళపై యువకుడు కత్తితో దాడి చేసాడు. మహిళా పరిస్థితి విషమంగా వుండడంతో , చికిత్స నిమిత్తం మల్లారెడ్డి హాస్పిటల్ కు తరలించారు. తరువాత నిందితుడు ఆత్మహత్య కు ప్రయత్నించాడు. అతడిని అరుంధతి హాస్పిటల్ కు తరలించారు.

## అప్పన్నను దర్శించుకున్న
# సీఎం రమేష్ దంపతులు

**సింహాచలం :** సింహాద్రి అప్పన్న ను అనకాపల్లి ఏం. పి. సి. ఏం. రమేష్ దంపతులు దర్శించుకున్నారు. గర్భగుడిలో ప్రత్యేకపూజలు చేసారు. వేదపండితులు అయనకు వేదాశీర్వచనం చేసారు.రమేష్ మాట్లాడుతై ఆ సింహాద్రి అప్పన్న ఆశీస్సులతో మమ్మల్ని గెలపించిన సందర్భంగా దర్శించుకోవడానికి వొచ్చాము.. కూటమికి మంచి విజయాన్ని స్వామి చేకూర్చారు . దేశంలో, రాష్ట్రంలో ప్రజలందరకు మంచి జరగాలని స్వామి ని కోరుకున్నాను. అనకాపల్లి జిల్లా కు కూడా మంచి అభివృద్ధి చేసేటట్లు కోరుకున్నాను. పంచగ్రామాల భూ సమస్య భూసమస్య చాలా పాతసమస్య, దాని విషయంలో లోతుగా ఆలోచించి పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు.

## ప్రజా తీర్పుతో ఆశ్చర్యం,
# బాధ కలుగుతోంది

**- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**

**నెల్లూరు** సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం అయన మీడియాతో మాట్లాడారు. ప్రజల తీర్పు తో ఆశ్చర్యం కలుగుతోంది.. బాధ కూడా కలుగుతోంది.ఇచ్చిన హమీల ను జగన్ నెరవేర్చారు. పాలనలో ఎన్నో సంస్కరణలను జగన్ తీసుకొచ్చారు. కానీ ప్రజా తీర్పును అందరూ గౌరవించాలి. వైసిపి నేతల కోసం పనిచేసిన వారందరికీ కృతజ్ఞతలు.అధికారం ఉన్నప్పుడు ప్రజలతో ఏ విధంగా మమేకమయ్యామో. అధికారంలో లేనప్పుడు కూడా ప్రజలతోనే ఉంటాం. పార్టీ కోసం పనిచేసిన నేతలు.. కార్యకర్తలకు అండగా ఉంటాం. ఎవరూ అధైర్య పడాల్సిన పనిలేదని అన్నారు.
ఓటమికి కారణాలను సమీక్షించుకుని ముందుకు వెళతాం. ప్రజలు ఎందుకో ఈసారి వైసీపీ వైపు మొగ్గు చూపలేదు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా.. కుటుంబ సభ్యులుగా భావించి అండగా ఉంటామని అన్నారు.

# సుదీర్ఘ పోరాటం అనంతరం అమరావతిలో దీక్షా శిబిరాల ఎత్తివేత

**అమరావతి** : ఐదేళ్లుగా రాజధాని నినాదాలతో హోరెత్తిన అమరావతిలో దీక్షా శిబిరాల ఎత్తివేతకు రంగంసిద్దమయింది. అక్కడి దీక్షా శిబిరాలను ఎత్తివేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 2019 డిసెంబర్ 17న జగన్ మూడు రాజధానుల ప్రకటన చేయడంతో రైతులు అమరావతి ఉద్యమం చేపట్టిన విషయం తెలిసిదే. ఎన్నో రకాలుగా ఆందోళనలు చేసినా,కోర్టుకెళ్లినా వైసిపి ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు.. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించడంతో అమరావతి రైతులంతా సంబరాలు చేసుకుని ఉద్యమాన్ని విరమించారు.

# ఎమ్మెల్యే సునీల్ కుమార్, హరిశ్చంద్రారెడ్డి లను కలసిన తిలక్ నగర్ నాయకులు



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్ )** గూడూరు ఎమ్మెల్యే గా రెండవ సారి గెలుపొందిన పాశం సునీల్ కుమార్, ప్రముఖ పారిశ్రామిక వేత్త కనుమూరు హరిశ్చంద్ర రెడ్డిలను తిలక్ నగర్ శ్రేయోభిలాషులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.సునీల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు తిలక్ నగర్ అభివృద్ధి కి,సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఎమ్మెల్యే సునీల్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి హరిశ్చంద్రా రెడ్డి లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ వార్డు సభ్యులు ఉడతా శరత్ యాదవ్,మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ షేక్. గౌస్ భాష, ముంగర శ్రీధర్ నాయుడు, మునీంద్ర, మహేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీకి పార్లమెంట్‌లో లేని ప్రాతినిధ్యం

**హైదరాబాద్ :** ఓడలు బండ్లవుతాయి.. బండ్లు ఓడలవుతాయనే సామెత సమకాలీన రాజకీయాల్లో భారత రాష్ట్ర సమితికి సరిగ్గా సరిపోతుందని చెప్పాలి. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత తొలి పార్లమెంట్ ఎన్నికలకు కేసీఆర్ కుటుంబం దూరంగా ఉండటం బీఆర్ఎస్‌ను ఊహించని దెబ్బ కొట్టింది. లోక్‌సభలో ప్రాతినిధ్యం లేకుండా పోవడం మరో దెబ్బ. 2014 నుంచి 2023 నవంబర్ వరకు దాదాపు పదేళ్లు తెలంగాణ అధికార పార్టీగా చక్రం తిప్పిన బీఆర్ఎస్‌కు మొన్నటి అసెంబ్లీ ఎన్నికలు చేదు ఫలితాన్ని అందించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత గెలిచిన ఎమ్మెల్యేలు ఒక్కొక్కరూ పార్టీని వీడటం బీఆర్ఎస్‌ను మరింత దెబ్బకొట్టింది. ఇప్పుడు మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఖాతా తెరవలేకపోవడం ఊహించని పరిణామమే. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత బీఆర్ఎస్‌కు లోక్‌సభలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తొలిసారి కేసీఆర్ కుటుంబం నుంచి ఎవరూ లోక్‌సభ బరిలో నిలబడలేదు. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత 2004లో జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ నుంచి కేసీఆర్ ఎంపీగా గెలిచారు. అప్పటి యూపీఏ సర్కారులో ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2006, 2008లో జరిగిన కరీంనగర్ పార్లమెంట్ ఉపఎన్నికలో ఆయన విజయం సాధించారు. 2009లో ఆయన మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘనవిజయం సాధించడంతో కేసీఆర్ సీఎం అయ్యారు. ఆ ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి కేసీఆర్ కుమార్తె కవిత ఎంపీగా ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో ఆమె బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఈ ఎన్నికల్లో ఆమె పోటీ చేయలేదు. అలాగే కేసీఆర్ కుటుంబం నుంచి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరూ పోటీ చేయలేదు.వాస్తవానికి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీలు చాలా మంది విముఖత చూపారు. టికెట్ ప్రకటించిన తర్వాత చాలా మంది పార్టీ ఫిరాయించారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో సాధించిన విజయంతో బీఆర్ఎస్ అగ్ర నేతలు తామేదో అద్భుత విజయం సాధించామని ఇదే విజయ పరంపర ఇకపై కొనసాగుతుందని ధీమాను వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎన్నికలకు పార్లమెంట్ ఎన్నికలకు చాలా తేడా ఉంటుంది. అక్కడ అనుకూలించే అంశాలు వేరేరకంగా ఉంటాయి. అయితే రీసెంట్ ఎగ్జిట్ పోల్స్ అంశాలు , ప్రస్తుత ఓటింగ్ సరళి పరిశీలిస్తే బీఆర్ఎస్ కు అనుకూలంగా లేవని అర్థం అవుతోంది. దాదాపు 12 సంస్థల ఎగ్జిట్ పోల్ అంచనాలు పరిశీలిస్తే బీఆర్ఎస్ పతనం దిశగా అడుగులు పడుతున్నట్లే కనిపిస్తోంది. పార్లమెంట్ ఫలితాల సరళి కూడా అలానే ఉంది. ఈ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కు పతనం తప్పదని రాజకీయ పండితులు లెక్కలు వేస్తున్నారు. మరికొందరైతే ఫలితాల తర్వాత మళ్లీ కేసీఆర్ ఫాంహౌస్ కే పరిమితం అవుతారని జోస్యం చెబుతున్నారు.పదేళ్ల పాటు తిరుగులేని అధికారం చెలాయించిన బీఆర్ఎస్ పతనం అంచున పయనిస్తున్నట్లు కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలలో కనీసం ప్రతిపక్ష హోదా అయినా దక్కించుకున్న గులాబీ పార్టీ పార్లమెంట్ ఫలితాలు వచ్చే నాటికి కేవలం సింగిల్ డిజిట్ లేక సున్నా స్థానాలతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోందని రాజకీయ పండితులు చెబుతున్నారు. ఎగ్జిట్ పోల్స్ కూడా గంపగుత్తగా బీఆర్ఎస్ పరిస్థితి దాదాపు ఇంతే అన్నట్లుగా అంచనా వేశాయి. ఎమ్మెల్సీ విజయం చూపించి కార్యకర్తలలో ఆత్మస్థయిర్యం నింపే ప్రయత్నాలు చేస్తున్నారు బీఆర్ఎస్ అగ్రనేతలు. నేటి ఫలితాల తర్వాత పార్టీ పరిస్థితి ఏమిటని బీఆర్ఎస్ నేతలు ఆలోచనలో పడ్డారు. ఇప్పటికే ఇతర పార్టీలకు వలస వెళ్లిన నేతలతో సహా కొత్తగా మరింతమంది పార్టీని వీడే సూచనలు కనిపిస్తున్నాయి అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్ని రకాల గాంభీర్యపు ప్రకటనలైనా చేయవచ్చు గానీ, ఈ ఎన్నికల ఫలితాల సరళి మాత్రం కేసిఆర్ దళం పతనాన్ని స్పష్టంగా నిర్దేశిస్తున్నాయి. 12 సంస్థలు వెలువరించిన ఎగ్జిట్ పోల్ ఫలితాలలో.. ముగ్గురు భారత రాష్ట్ర సమితికి కేవలం సున్న స్థానాలు మాత్రమే దక్కుతాయని అంచనా వేశారు! అదే సమయంలో మరో నాలుగు సంస్థలు సున్న నుంచి ఒక్క స్థానం దక్కే అవకాశం ఉన్నదని చెప్పుకొచ్చాయి. ఒక సంస్థ నుంచి మూడు స్థానాలు దక్కుతాయని అంచనా వేస్తుండగా, మరో ఇద్దరు రెండు స్థానాలు గెలుస్తారని, ఒకే ఒక్క సంస్థ న్యూస్ 18 మాత్రం రెండు నుంచి ఐదు స్థానాలలో భారత రాష్ట్ర సమితి విజయం సాధిస్తుందని అంచనావేయడం జరిగింది. అయితే వీటన్నింటికీ భిన్నంగా అస్సలు ఒక్క స్థానంలో కూడా బీఆర్ఎస్ పోటీ ఇవ్వలేక మూడో స్థానంతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.పార్లమెంటు ఎన్నికలలో కూడా ఆ పార్టీ పరిస్థితి దయనీయంగా ఉండబోతున్నదని ముందే అర్థమైంది ఆ పార్టీ ఎంపీలు పలువురు భారతీయ జనతా పార్టీ కాంగ్రెసులలో చేరిపోయారు. అలాగే టికెట్లు కేటాయించే సీజన్ వచ్చిన తర్వాత ఎంపీ టికెట్లు ఇస్తామంటే పలువురు సీనియర్ నాయకులు మాకు వద్దంటే వద్దంటూ తిరస్కరించారు. ఎంపీగా పోటీ చేసే ఉద్దేశం లేదని అన్నారు. కొందరైతే టికెట్ ప్రకటించిన తర్వాత కూడా మాకు వద్దని తిరస్కరించారు. ఒకవైపు కేసీఆర్ పిలిచి మరీ టికెట్ ఇస్తానని అన్నప్పటికీ పుచ్చుకోకుండా వద్దని అన్నవారు.. మరొక పార్టీలోకి గెంతి అక్కడ టికెట్ తీసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి.భారత రాష్ట్ర సమితి పార్లమెంటు ఎన్నికలలో ప్రభావశీలంగా ఉండగలదనే నమ్మకం ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులలో పూర్తిగా సన్నగిల్లి పోయింది.

వారందరి అంచనాలకు తగినట్లుగానే ఇప్పుడు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు కూడా వచ్చాయి. ఇవన్నీ ఉత్తుతివే అని, మేము గెలిచి తీరుతాము అని, తండ్రి కొడుకులు చెప్పుకోవచ్చు గాక.. ఇంకో రెండు రోజుల్లో ఆ మాట చెప్పగల అవకాశాన్ని కూడా వారు కోల్పోతారు! ఇప్పటికైనా మేలుకుంటే కనీసం రాబోయే ఐదేళ్లలో పార్టీని కాపాడుకోవడానికి వారు శ్రద్ధ పెట్టడం కుదురుతుంది. ఇంకా అహంకారం వీడకుండా, వాస్తవాలను గుర్తించకుండా ఆత్మవంచనతో నడుచుకుంటే నష్టపోయేది కల్వకుంట్ల కుటుంబమే.ఐదు నెలల కాంగ్రెస్ పాలనకు, తమ పదేళ్ల పాలనకు తేడా చూసి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయాలని కేసీఆర్ కేటీఆర్, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు విస్తృతంగా ప్రచారం చేసినా ఆదరించలేదు. పోటీచేసిన స్థానాల్లో మహబూబాబాద్, ఖమ్మంలో మాత్రమే బీఆర్ఎస్ అభ్యర్థులు రెండో స్థానంలో నిలిచారు.

హైదరాబాద్‌లో లోక్‌సభ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాలుగో స్థానానికి పరిమితమైంది. మిగిలిన 14 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ మూడో స్థానంలోలో నిలిచింది.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో పోలైన ఓట్లలో బీఆర్ఎస్ కేవలం 16.69 శాతం ఓట్లు మాత్రమే రాబట్టగలిగింది. సంఖ్యాపరంగా ఇది పెద్దగానే కనిపిస్తున్నా అవి సీట్ల రూపంలోకి మారలేదు. ఓట్లపరంగా చూస్తే ఇది కేవలం 36 లక్షల 19 వేల 626 మాత్రమే.

# రవాణా శాఖ ప్రక్షాళన షురూ...

**నిజామాబాద్ :** పలు జిల్లాలలో ఆర్టీఓ కార్యాలయాలలో , బోర్డర్ చెక్ పోస్ట్ లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు చేశారు. నల్గొండ, కరీంనగర్, మహబూబాబాద్, సిద్ధిపేట, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలోని రోడ్డు రవాణా శాఖ కార్యాలయాలపై ఒకేసారి అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేశారు. ఆర్టీఏ ఏజెంట్లు, ఆఫీసర్లను విచారిస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో ఇన్నాళ్లు అడ్డూ అదుపూ లేకుండా సాగిన రవాణా శాఖ అధికారుల ఆగడాలు తారాస్థాయికి చేరుకున్నాయి. దాదాపు గత ఐదారేళ్లుగా రాష్ట్రంలోని ఆర్టీఏ కార్యాలయాలు, చెక్ పోస్టులలో భారీ ఎత్తున అవినీతి కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఏసీబీ మంగళవారం జరిపిన దాడుల్లో విస్తుపోయే అంశాలు బయటపడ్డాయి. ఏకంగా కార్యాలయాలలోనే పెద్ద మొత్తంలో డబ్బులు దొరికాయి. ఇన్ని జరుగుతున్నా ఆర్టీఏ ఉన్నతాధికారులు మౌనంగా ఉన్నారంటే క్షేత్ర స్థాయిలో జరిగే తంతు మొత్తం వీళ్లకి తెలిసే జరుగుతోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రవాణా శాఖలో ఆన్ లైన్ సర్వీసులు అంటూ ఎంత ఊదరగొట్టినా..ఆర్టీఏ బ్రోకర్లదే హవా. ఆర్టీఏ శాఖలో కొందరు ఉన్నతాధికారులు ప్రైవేటుగా కొందరు బ్రోకర్లను నియమించుకుని వాహనదారులనుంచి అడ్డగోలుగా లంచాలు వసూళ్లు చేయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. యావరేజ్ న ఒక్కో చెక్ పోస్ట్ లో ఏడాదికి ఆరు నుంచి ఎనిమిది కోట్ల మేరకు అవినీతి జరుగుతోందని అంచనా.పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్ కావాలంటే టూ వీలర్ కు ఓ రేటు, కారుకు మరో రేటు, స్కూళ్లు, కాలేజీల వంటి బస్సుల లైసెన్స్ లకు మరో రేటు, రవాణా వాహనాల ఫిట్ నెస్ రెన్యువల్ కు ఓ రేటు, లెర్నర్ లైసెన్సుకు కంప్యూటర్ పరీక్షకు ఓ రేటు చొప్పున వసూలు చేస్తున్నారు. ఒకవేళ వాహనదారులు నేరుగా వెళితే ఏదో ఒక సాకు చెప్పి వాళ్లను మళ్లీ మళ్లీ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ చివరాఖరికి బ్రోకర్లే శరణ్యం అనేటట్లు చేస్తున్నారు. ఇలా బ్రోకర్ల ద్వారా వెళ్లే అప్లికేషన్లకు పెన్సిల్ తో ఓ కోడ్ ఉంటుంది. ఆ కోడ్ చూడగానే వెంటనే పనులు చకచకా అయిపోతాయి.అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు సైతం అక్రమాలకు అడ్డాగా మారాయి. తెలంగాణ-ఆంధ్రా సరిహద్దులో ఉన్న అశ్వారావుపేట చెక్ పోస్టులో భారీ ఎత్తున అవినీతి జరుగుతోంది. ఇక్కడ సంవత్సరానికి ఏడు నుంచి ఎనిమిది కోట్ల అవినీతి జరుగుతోందని అంచనా. అప్లికేషన్లు, అనుమతులు అన్నీ కరెక్ట్ గానే ఉన్నాయంటూ లంచం ఇవ్వకుండా వెళుతున్నా లారీలను వెంబడించి కేసులు పెట్టి వాళ్ల నుంచి 20 వేల రూపాయలు జరిమానాలు విధిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అలాగే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో బడి బస్సులు, లారీలు వంటి భారీ వాహనాలకు ఫిట్ నెస్ రెన్యువల్ సర్టిఫికెట్లు కేవలం బ్రోకర్ల ద్వారా వస్తేనే పనులు జరుగుతున్నాయిరంగారెడ్డి జిల్లాలో ఓ కీలక కార్యాలయానికి కొద్దినెలల క్రితం కొత్త అధికారి వచ్చాక ప్రైవేటు వ్యక్తులను ఆర్టీఏ కార్యాలయంలోకి అనుమతించడం ఆపేశారు. సదరు అధికారి సెలవులో ఉన్నప్పుడు కిందిస్థాయి అధికారులు దళారులకు ఎర్రతివాచీ పరుస్తున్నారు. పాత వాహనాలకు యజమాని వివరాలు మార్చాలన్నా ఇక్కడ డబ్బు ముట్టజెప్పాల్సిందే. వాహనాల ఫిట్ నెస్ పరీక్షకు ఆటోకు రూ. 300, ట్రాక్టర్ కు రూ. 500 చొప్పున ఇవ్వాలి. కామారెడ్డి జిల్లాలో ఓ అంతర్రాష్ట్ర చెక్ పోస్టులో కొద్ది కాలం క్రితం ఏకంగా 21 మంది రవాణా అధికారులు డిప్యూటేషన్ పై కొనసాగారు. హై లెవెల్ పైరవీలతో చాలాకాలం పాటు తిష్టవేసిన వారిని ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి పంపింది. ఇక్కడ ఉన్న ఉన్నతస్థాయి అధికారులు దాదాపు 20 మంది ప్రైవేటు సిబ్బందిని నియమించుకున్నారు. వారి ద్వారా రోజుకు 15 లక్షలకు పైగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇలా చూసుకుంటే ఆర్టీఏ శాఖలో ఇలాంటి వసూల్ రాజాలను ప్రోత్సహించింది బీఆర్ఎస్ సర్కారే అన్నది అర్థమవుతోంది.తెలంగాణలో అవినీత రహిత పాలన అందిస్తామని, అవినీతికి ఎవరు పాల్పడినా ఉపేక్షించమని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు అనుగుణంగా అవినీతి నిరోధక శాఖ అధికారులు అడుగులు వేస్తున్నారు. ఆ ప్రక్రియలో భాగంగానే దశాబ్దాలుగా ఆర్టీఓ కార్యాలయాలలో పేరుకుపోయిన లంచగొండుల పనిపట్టే పనిలో ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో లంచాలతో బదిలీలను ఆపుకుంటూ ఏళ్ల తరబడి ఒకే చోట తిష్టవేసుకుని కూర్చున్న అధికారులకు ఇకపై రాష్ట్ర ప్రభుత్వం చుక్కలు చూపించనుంది.

# వైకాపా, టీడీపీ నేతల ఘర్షణ..
# పలువురికి గాయాలు

**తాడిపత్రి** పుట్లూరు మండలంలో ఘర్షణ చోటుచేసుకుంది. మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు కట్టెలు, రాళ్లతో పరస్పరం దాడులు చేసుకున్నారు. ఘర్షణలో పలువురికి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు...

# టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు గెలుపు పట్ల మధుర నగర్‌లో టిడిపి నేతల సంబరాలు



**చొప్పదండి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా హోరాహోరీగా జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు భారీ మెజార్టీతో గెలవడం పట్ల కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు గంగాధర మండల తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కూడా తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు కృషి చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు బడుగు బలహీన వర్గాల కొరకు సంక్షేమ పథకాలు చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు వైద భూపతి,కమలాపురం శ్రీపతి రావు, మండల ప్రధాన కార్యదర్శి దొంతుల వేణుగోపాల్,మధు పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్స్




**విశాఖపట్నం(ప్రశ్న న్యూస్)** 2024 జూన్ 1 ఎజెసిఐ విశాఖ వ్యాలీ సంస్థ చాల గనం గా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను విశాఖపట్నంలో ఎవిఎన్ ఇండోర్ స్టేడియంలో మిక్స్ డబుల్స్, మెన్స్ డబుల్స్ నిర్వహించింది. ఈ టోర్నమెంట్ లో 160 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌ను జెసిఐ ఇండియా జోన్ %×ఎ% అద్యక్షులు శ్రీ సురేష్ గొంప ప్రారంబించారు, జెసిఐ విశాఖ వ్యాలీ ప్రధాని ఇంద్రజ, ఈవెంట్ యాడ్వైజర్ రామరాజు, సెక్రటరీ సతీశ్ కుమార్, ఈవెంట్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, జెసిఐ సభ్యులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. టోర్నమెంట్ విజేతలు, రన్నర్ ప్లేయర్స్ కి జెసిఐ విశాఖ వ్యాలీ ఆర్గనైజేషన్ వారు నగదు బహుమతి ట్రోఫీలు పతకాల తో సత్కరించారు.

# మెజార్టీలలో రికార్డ్

**హైదరాబాద్ :** తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 8 సీట్లు, బీజేపీ పార్టీ 8 సీట్లు, ఎఐఎంఐఎం ఒక స్థానం గెలుచుకుంది. అందులో చాలా మంది అభ్యర్థులు తమ ప్రత్యర్థుల మీద భారీ మెజార్టీతో గెలుపొందారు. మరికొంత మంది స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. అయితే.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలుకుకోగా, అత్యల్ప మెజార్టీతో బీజేపీ అభ్యర్థి విజయ తీరాలకు చేరారు.రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల ఫలితాలు వెలువడ్డాయి. అయితే ఈసారి తొలిసారి లోక్‌సభలో అడుగుపెడుతున్న వారే అత్యధిక మెజార్టీ సాధించడం విశేషం. ఇందులో కాంగ్రెస్ నుంచి గెలిచిన కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ కడియం కావ్య, రామ సహాయం రఘురాం రెడ్డి బీజేపీ నుంచి గెలిచిన రఘునందన్ రావు, ఈటెల రాజేందర్, డికె అరుణ, గడ్డం వంశీకృష్ణ ఉన్నారు. అవకాశం వచ్చిన తొలి ప్రయత్నంలోనే విజయం సాధించి చట్టసభల్లో అడుగుపెడుతున్నారు.అయితే అత్యధిక మెజార్టీతో గెలుపొందింది.. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జానారెడ్డి తనయుడు రఘువీర్‌రెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చింది. ఏకంగా ఐదులక్షల 60వేలకు పైగా అధిక్యంతో ప్రభంజనం సృష్టించారు. తెలంగాణ చరిత్రలోనే భారీ మెజార్టీ సాధించి రికార్డ్ సృష్టించారు రఘువీర్ రెడ్డి. మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్గొండ పార్లమెంట్‌పై స్పెషల్ కేర్ తీసుకున్నారు. దేశంలోనే నల్గొండ సెగ్మెంట్లో భారీ అధిక్యత సాధిస్తామని ముందు నుంచి చెప్తున్నారు. బరాబర్ ఐదులక్షల మార్క్ క్రాస్ చేస్తామని సవాల్ చేశారు. పార్టీ సభ్యత్వంలో ఈ ఎంపీ సెగ్మెంట్ మొదటి స్థానంలో ఉందని అదే జోష్‌తో విక్టరీ కొడతామని చెప్పి తమ సత్తా ఏంటో నిరూపించారు.ఇక ఖమ్మం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన రఘురాం రెడ్డి సైతం భారీ మెజార్టీ గెలుపొందారు. ఆయన తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావుపై 4,67,847 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్, తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డిపై 3,91,4753 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మహబూబాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవితపై 3.49 లక్షల మెజార్టీతో ఘన విజయం సాధించారుహైదరాబాద్ లోక్‌సభ స్థానంలో ఎఐఎంఐఎం అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ 3,38,087 ఓట్ల మెజార్టీతో గెలిచారు. కరీంనగర్ లోక్‌సభ స్థానంలో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ 2,25,209 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి 2,22,170 ఓట్ల తేడాతో విజయఢంకా మోగించారు. వరంగల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య 2,20,339 ఓట్ల తేడాతో రికార్డు విజయం నమోదు చేసుకున్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిపై దాదాపు 1,72,897 ఓట్ల మెజార్టీ సాధించారు. ఇక పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ 1,31,364 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.నిజామాబాద్ స్థానం నుంచి బరిలోకి దిగిన బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డిపై 1,09,241 ఓట్ల మెజార్టీతో జయకేతనం ఎగురవేశారు. నాగర్‌కర్నూలులో కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ పోతుగంటిపై 94,414 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఆదిలాబాద్ లోక్‌సభ సీటు నుంచి బీజేపీ అభ్యర్థి నగేష్ 90,652 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. జహీరాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ తన సమీప బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌పై 46,188 ఓట్ల తేడాతో గెలుపొందారు.

సికింద్రాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌పై 49,944 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మెదక్‌లో బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు తన సమీప ప్రత్యర్థిపై 39,139 పైచీలుకు ఓట్ల మెజార్టీతో జయకేతనం ఎగురవేశారు.మహబూబ్‌నగర్‌లో జరిగిన ఉత్కంఠ పోరులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి డీకే అరుణ విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిపై స్వల్ప ఆధిక్యంతోనే విజయం సాధించారు.

# ఆదాయం పెంచుకొనే దిశగా అడుగులు

**హైదరాబాద్ :** తెలంగాణలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటూ దూసుకుపోతోంది. అటు పాలన. ఇటు పథకాల అమలు లో దూకుడు ప్రదర్శిస్తోంది. ఈ క్రమంలోనే.. సీఎం రేవంత్ రెడ్డి మరో కొత్త నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ నిర్ణయంతో రియల్ ఎస్టేట్ కు మంచి ఊపు రావడమేగాక రాష్ట్ర ఆదాయం కూడా భారీగా పెరగనుంది. భాగ్యనగరంలో భారీగా ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో సొంతింటి కలలను సాకారం చేసుకునే దిశగా మధ్యతరగతి వర్గం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా సామాన్య, మధ్యతరగతి వర్గాల అవసరాలకు అనుగుణంగా రియల్ ఎస్టేట్ సంస్థలు ఆకర్షణీయ మరియు అందుబాటు ధరలతో వారికి చేరువవుతున్నారు. ఈ ప్రక్రియలో భాగంగానే నగరంలో భారీ నిర్మాణాల అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకునేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కొత్త వెంచర్లు, బహుళ అంతస్తుల భవంతుల అనుమతుల కోసం నిర్మాణదారులు క్యూ కడుతు?నారు. రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలతో హెచ్‌ఎండీఏ కూడా తమ ఆదాయ వనరులపై నజర్ పెట్టింది. కొన్ని కీలక ప్రాజెక్టులను చేపట్టనుంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి..వచ్చీ రాగానే సంక్షేమ పథకాలు, గ్యారెంటీలపై దృష్టి పెట్టింది. ఈలోగా ఎన్నికల కోడ్ రానే వచ్చింది. ఇక ఫలితాల తర్వాత ఎన్నికల కోడ్ ఎత్తేవేస్తారు. అందుకే కాంగ్రెస్ సర్కార్ తగిన ఆదాయ వనరులపై దృష్టి కేంద్రీకరించింది. ప్రస్తుత పరిస్థితిలో ఆదాయాన్ని పెంచుకునే వనరుగా హెచ్ ఎండీఏ సంస్థ కనిపిస్తోంది. ఈ సంస్థ ద్వారా భారీగా నిధులను సేకరించే ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. అందుకే గత కొంత కాలంగా నిలిపివేసిన భూ మార్పిడులను మళ్లీ తెరపైకి తీసుకొస్తే ఎలా ఉంటుందన్న విషయంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించారు. గతంలో జరిగిన అవినీతికి కారకులైన వారిపై చర్యలు తీసుకుని నిబంధనల ప్రకారం సక్రమంగా ఉన్న దరఖాస్తులకు అనుమతులు ఇస్తే సంస్థకు భారీగా ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారుమాస్టర్ ప్లాన్ లో భాగంగా 111 జీఓ ఎత్తివేయడంతో సీఎల్‌యూ కోసం హెచ్ ఎండీఏ కు భారీ సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. సీఎల్‌యూ అంటే ఒక జోన్ నుంచి మరో జోన్ లోకి మార్పు చేయాలంటే సీఎల్‌యూ తప్పనిసరిగా ఉండాలి. వాటిని పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటికే అనుమతులు ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే హెచ్‌ఎండీఏ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నట్టు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. అనుమతులు ఇచ్చే విషయంలో ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కూడా అధికారులు నిర్ణయించారు. హెచ్‌ఎండీఏ మాస్టర్‌ప్లాన్‌లో 12 జోన్లు ఉన్నాయి.

111 జీఓ ప్రాంతాల్లోని 84 గ్రామాలను ఏ జోన్‌లోకి తీసుకోలేదు. ఈ భూములన్నీ ఆంక్షల మధ్య బయో కన్జర్వేషన్ జోన్‌లోనే ఉన్నాయి. అయితే వీటికి నాలా కన్వర్షన్‌కు ప్రభుత్వం అవకాశం కల్పించే అవకాశం ఉండడంతో .. సీఎల్‌యూ కింద రెసిడెన్షియల్, కమర్షియల్ ఇలా కోరుకున్న జోన్‌లకు మార్పు చేయాలని పలువురు యజమానులు అప్పట్లో హెచ్‌ఎండీఏకు దరఖాస్తు చేసుకున్నారు. ఇవే కాకుండా మరికొన్ని ప్రాంతాల్లోనూ కన్జర్వేషన్ జోన్ నుంచి రెసిడెన్షియల్, కమర్షియల్ జోన్లకు మార్చాలని కొన్ని దరఖాస్తులు వచ్చాయి. వీటన్నింటిని పరిశీలించాలని అధికారులు నిర్ణయించినట్టు సమాచారం. అయితే ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాతనే ఈ విషయంలో హెచ్‌ఎండీఏ అధికారులు ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**– జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**రాజన్న సిరిసిల్ల** చెట్లను పెంచడం సామాజిక బాధ్యతగా చూసినప్పుడే భావితరాలకు కాలుష్యరాహిత సమాజాన్ని అందించగలం, సిరిసిల్ల పట్టణ కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సైకిల్ ర్యాలీ, సిరిసిల్ల పట్టణంలోని రగుడు చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు సాగిన సైకిల్ ర్యాలీలో పాల్గొని మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు, సిబ్బంది, యువకులు, ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోని చెట్లను పెంచడం ద్వారా భావితరాలకు కాలుష్యరాహిత సమాజాన్ని అందిగలమని అన్నారు. స్వచ్ఛమైన అహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయడం గురించి మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఎక్కడైతే పచ్చదనం ఉంటుందో అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని, ఫలితంగా అక్కడ ఉండే వారి యొక్క ఆలోచన విధానం కూడా మారుతుందని అన్నారు. ప్రకృతి మనకు ఎంత ముఖ్యమైనదని, ప్రకృతి తరువాతనే జీవకోటి భూమి పైకి వచ్చిందన్న విషయం చరిత్ర చెప్పిన సత్యం అని అన్నారు. భూ మండలం పై పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణ వాయువు అయిన ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయం లో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని, భూమి మీద పశు పక్షాదుల నివాసం చెట్లే నని, మానవ జీవన విధానంలో చెట్ల పాత్ర ఎంతో ముడిపడి ఉందని అన్నారు. మొక్కలు మానవ జీవ కోటికి ప్రాణధారము అనీ భూ భాగములో జీవ కోటికి అత్యంత అవసరము అయిన వాటిలో మొక్కలు ప్రధానమైనవి అనీ ప్రతి ఒక్కరూ తమ వంతు భాద్యతగా నాటిన మొక్కలను ఖచ్చితంగా రక్షించాలని తెలియజేసారు. సైక్లింగ్ , వ్యాయమం చేయడం వల్ల ఆరోగ్యవంతమైన శరీరాన్ని పొందవచ్చునని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక గంట సేపు సైక్లింగ్ ,వ్యాయమం చేయాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రాచరి, సిఐ లు రఘుపతి, శ్రీనివాస్ గౌడ్,వీరప్రతాప్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఆర్ఐ లు యాదగిరి, రమేష్, ఎస్ఐ లు, సిబ్బంది, పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**– సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలి**

**– ఏసిపి ఎం. వెంకటరమణ**



**కమాన్ పూర్( గోదావరిఖని )** ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగరుకత దివాస్ ను పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ) ఆదేశాల ప్రకారం బుధవారం సైబర్ క్రైమ్ డిసిపి వెంకటరమణ మరియు ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆర్జీ వన్ పరిధిలోని ఒసిపి 5 మైన్ వద్ద ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై సింగరేణి కార్మికులకు అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపి రమణ మాట్లాడుతూ.... సాదారణగా ప్రజలు అత్యాశ, అమాయకత్వం వలన సైబర్ నేరాలకు గురి అవుతున్నారని అనారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్ళు ఎన్నో రకాలుగా అమాయక ప్రజల నగదును దోచుకుంటున్నారని, సైబర్ నేరాల బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతి జిల్లాలో సైబర్ నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని అన్నారు.మహిళలను ఎరచూపి వీడియో కాల్స్ ద్వారా బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు దోచుకుంటున్నారని ఇలాంటి వాటిపై వ్యక్తిగతంగా అప్రమత్తంగా ఉండాలని వారు తెలిపారు. ఈ మధ్యకాలంలో పిల్లలు, యువత ఆన్లైన్ యాప్ ల ద్వారా లోన్లు తీసుకొని ఆ డబ్బులతో రమ్మీ గేమ్, ఇతర ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ మోసపోతూ ప్రాణాలు తీసుకుంటున్నారని మీ పిల్లలు మోసపోకుండా తగిన జాగ్రత్తలు తల్లిదండ్రులు తీసుకోవాలని, వారి ప్రవర్తన మరియు మొబైల్ ఉపయోగం పై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు తమ బంధువులు, స్నేహితులు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పిస్తూ బాధ్యతగా మెలగాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్ధాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కష్టపడి సంపాదించుకున్న డబ్బును ఎవరో తెలియని నేరస్థుడు సాంకేతికతను, ప్రజల అమాయకత్వాన్ని ఉపయోగించుకొని సైబర్ నేరగాళ్ల రూపంలో దోచుకుంటున్నారని అన్నారు. ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి యుండి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏదైనా సైబర్ నేరగాని చేతిలో మోసపోయిన వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా ష్ట్రబిబిజూబ://ఇ·ఎవివతీఇ·తీతిఎవ.ణనీల.తిని/ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డి.ఎస్.పి. వెంకటరమణ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, కానిస్టేబుల్ కుమార్, శ్రారీనివాస్, డిజి ఎం రామస్వామి మేనేజర్ అనిల్, సేఫ్టీ అధికారి పొనుగోటి శ్రీనివాస్ సింగరేణి కార్మికులు అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని రక్షించే బాధ్యత అందరిది

**– మొక్కలు నాటిన మహిళలు**



**కమాన్ పూర్** రామగిరి మండలం నాగేపెల్లి గ్రామంలోని అంగన్వాడి 3వ కేంద్రంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో గర్భిణి స్త్రీలకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు మహిళా సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ చంద్రు స్వప్న తెలిపారు.ఈ సందర్భంగా జనరల్ స్పెషలిస్ట్ చంద్రు స్వప్న మాట్లాడుతూ, బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల పట్ల వివక్షత చూపవద్దని, లింగ నిర్ధారణ నిషేధం అని వివరిస్తూ, భ్రూణ హత్యలకు పాల్పడితే చట్టరీత్యా నేరమని, వైద్యులకు కూడ శిక్ష, జరిమాన ఉంటుందని అన్నారు.అడపిల్లలు ఎందులోను తక్కువ కాదని, మహిళలు పనిచేసే చోట అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన టోల్ ఫ్రీ నంబర్లు 181, 1098, 14567, 112, 14416 ల గురించి, మహిళా చట్టాలు, హక్కులు, సఖీ కేంద్రం సేవలు, పోక్సో చట్టం, గుడ్ అండ్ బ్యాడ్ టచ్, అంగన్వాడి సేవలు, పోషకాహారం, పిల్లల పెరుగుదల,అనీమియ గురించి వివరించారు. అనంతరం పర్యవరణ దినోత్సవం సందర్భంగా పిల్లలు, తల్లుల చేతుల మీదుగా మొక్కలు నాటించి, పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్, అంగన్వాడి సూపర్వైజర్ పి.శారద, ఫీల్డ్ అసిస్టెంట్ నాగేశ్, అంగన్వాడి టీచర్లు సుగుణ బాయి, లవణ్య, ఆయలు వసంత, మల్లీశ్వరి, మహిళలు పాల్గొన్నారు.

## టీపీఎస్సీ రూల్స్ ప్రకారం

# గ్రూప్ 1 పరీక్ష నిర్వహించాలి



**సిద్దిపేట** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు.కలెక్టర్ కార్యాలయంలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణపై పరీక్షల అబ్జర్వర్లు మరియు చీఫ్ సూపరింటెండెంట్ అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో 21 కేంద్రాలలో జరగనుందని ఈ పరీక్షలో 8223 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని అన్నారు. పరీక్ష నిర్వహణకు ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను నిర్వహించడం జరిగిందని ప్రతి పరీక్ష కేంద్రంలో టీజీపీఎస్సీ నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థుల సౌకర్యం త్రాగునీరు, మరుగుదొడ్డి, ఫర్నిచర్, విద్యుత్ దరితర సౌకర్యాలను ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా టీజీపీఎస్సీ ఆదేశాల ప్రకారం పరీక్ష నిర్వహణ రోజు నిర్ణీత సమయంలోనే పరీక్ష నిర్వహించాలని పరీక్ష పూర్తయ్య వరకు పరీక్ష కేంద్రాల నుండి ఎవరికి బయటకు పంపడానికి వీలులేదని అన్నారు. పరీక్ష ముందు అభ్యర్థులను పరీక్ష కేంద్రం మెయిన్ గేటు వద్ద తనిఖీలు చేయాలని, పరీక్ష హాల్లోకి వెళ్లేటప్పుడు మరొకసారి తనిఖీ చేయాలని అన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష హాల్లోకి తీసుకురాకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. హాల్ టికెట్ పై ఫోటో లేకపోయినా, పేరు తప్పు పడిన అభ్యర్థుల నుండి అఫిడవిట్ ని తీసుకోవాలని అన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఓఎంఆర్ షీట్లో వారి వివరాలను సరిగా రాశారో లేదో ఇన్విజిలేటర్ల ద్వారా చెక్ చేయించాలని అన్నారు. అంద దివ్యాంగ అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు సహాయకులుగా ఇంటర్మీడియట్ లేదా ఆ లోపు చదివిన వారికి మాత్రమే అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్, ఇందూరు కళాశాల ప్రిన్సిపాల్ విపి రాజు, అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించిన ఎమ్మెల్యే మనాలి ఠాగూర్



**పెద్దపల్లి** రామగుండం కార్పొరేషన్ లోని ఒకటవ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఆదర్శనగర్ లో తే దీ : - 0 4 - 0 6 - 2 0 2 4 మంగళవారం రోజు సాయంత్రం గాలివాన బీభత్సవానికి నిరుపేద కుటుంబమైన బట్టారి మనమ్మ లక్ష్మీపతి వృద్ధ దంపతుల ఇంటి పైకాపు రేకులతో సహా పైపులతో సహా కొట్టుకుపోయి ఎక్కడికి అక్కడ పగిలిపోయినాయి, గాలివాన బీభత్సవానికి ఇంట్లో నిత్యవసర వస్తువులతో పాటు వస్తు సామాగ్రి అంత తడిసి ముద్దయి నిరుపేద కుటుంబం ఆర్థిక చేయూత కోసం ఎదురుచూస్తున్న సమయంలో ఫిషరీష్ చైర్మన్ పల్లికొండ రాజేష్ గారు మాన్యశ్రీ రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ గారికి తగు సమాచారం అందివ్వడంతో వెంటనే స్పందించిన గౌరవ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ గారి సతీమణి మనాలి ఠాకూర్ ఉదయం బాధిత కుటుంబాలైన బట్టారి మనమ్మ లక్ష్మీపతి దంపతులతో పాటు గున్నాల ఎల్లమ్మ పద్మ తల్లి కూతుర్లు ఉంటున్న ఇంటి పైకప్పు సైతం ఎగిరిపోవడంతో వారిని ఆప్యాయంగా చేరదీసి మీరు ఎలాంటి ఆందోళన చెందవద్దని అధైర్య పడవద్దని మీకు అన్ని రకాలుగా మేము అండగా నిలుస్తామని కచ్చితంగా మళ్లీ యధావిధిగా జీవనం సాగించేందుకు మా సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని వారికి ఆర్థిక చేయూతను కుటుంబానికి పదివేల చొప్పున అందజేయడం జరిగినది. అనంతరం సంబంధిత విద్యుత్ అధికారులకు స్తంభించిన విద్యుత్తు అంతరాయాన్ని త్వరితగతిన పునరుద్ధరించాలని వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా చూడాలని కరెంటు డిపార్ట్మెంట్ వారితో మాట్లాడడం జరిగినది.ధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సంఘటన జరిగిన మరుక్షణమే మానవతా దృక్పథంతో స్పందించి మా బాధను అర్థం చేసుకొని మాకు ఆర్థిక చేయూతను అందించిన మీ మనసు చాలా గొప్పదని శ్రీమతి శ్రీ మనాలి రాజ్ ఠాగూర్ చేసిన ఆర్థిక సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఫిషరీష్ చైర్మన్ పల్లికొండ రాజేష్ గారితో పాటు రామగుండం పట్టణ అధ్యక్షులు హరిప్రసాద్ గారు, మాజీ కార్పొరేటర్ మొహమ్మద్,యువజన విభాగం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు సాదు రమేష్, బాయ్,ఎస్సీ విభాగం నాయకులు బట్టారి ప్రణయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడి రాజయ్య, మైనార్టీ నాయకులు ఉమర్, బింగి వంశీ, బింగి నరేష్ ఆటో హైమద్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# బండి గెలుపుతో బీసీ సంఘాలలో నూతన ఉత్తేజం

**– ఎన్నం ప్రకాష్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం**

**కరీంనగర్** కరీంనగర్ పార్లమెంట్ బీసీ సామాజిక వర్గానికి చెందిన, బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గెలుపుతో బీసీ సంక్షేమ సంఘంలో ఆనందాలు వెల్లువెత్తాయి. బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ ఆధ్వర్యంలో పలువురు బీసీ నేతలు నేడు బండి సంజయ్ ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు స్థానాన్ని అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు టికెట్లు కేటాయించాలని పలుమార్లు వినతి పత్రాలు అందజేసి డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. కేవలం బీజేపీ పార్టీ మాత్రమే బీసీ అభ్యర్థికి సీటు కేటాయించింది. దానితో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ నేతృత్వంలో కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని కులసంఘాలు, బీసీ సంఘాలను పార్టీలకతీతంగా ఏకమై బీసీ అభ్యర్థ సంజయ్ ను భారీ మెజరిటీతో గెలిపించుకోవాలని పార్లమెంట్ పరిధి వ్యాప్తంగా శ్రమించి, బీసీ అభ్యర్థి బండి విజయంతో బీసీ సంఘాలలో, బీసీ నాయకులకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. అంతేకాకుండా బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ తో పాటు ముగ్గురు బీసీ అభ్యర్థులు గెలవడం చాలా సంతోషకరమని ఎన్ననీ ప్రకాష్ తెలిపారు. కరీంనగర్ పార్లమెంటులో బీసీ అభ్యర్థిగా రెండోసారి భారీ మెజరిటీతో గెలిచిన సంజయ్ కి కేంద్ర మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించాలని పలు బీసీ సంఘాలు కోరుచున్నాయి. రాష్ట్రం నుండి గెలిచిన బీసీ పార్లమెంట్ అభ్యర్థులు బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే విధంగా, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటుకు కృషి చేయాలని, జనాభా లెక్కల ప్రకారం బడ్జెట్ కేటాయింపులు జరుపాలని సంజయ్ ని కలిసిన బీసీ సంఘాలు కోరాయి.

# జగన్‌ను అధికారులు చెడగొట్టారు

**రాజానగరం** తూర్పుగోదావరి జిల్లా వైసీపీ అధ్యక్షుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సంచలన వ్యాఖ్యలు చేసారు. ప్రజల తీర్పును ఎలా అర్థం చేసుకోవాలో తెలియడం లేదు సాధ్యం కానీ హామీలు ఇచ్చినా ప్రజలు వాటిని నమ్మారు. కుటుంబ సభ్యులకు కూడా సమయం ఇవ్వకుండా ప్రజల కోసం పనిచేశాను. ధనుంజయ రెడ్డి లాంటి చెత్త అధికారులు జగన్ చుట్టూ చేరి చెడగొట్టారు. ఎమ్మెల్యేలను కూడా జగన్ ని కలిసే పరిస్థితి ఉండేది కాదు. ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందనే అనుమానం కూడా మాకు ఉందని అన్నారు.

# హెల్త్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరికి అవసరం

**– జోనల్ బిజినెస్ హెడ్ ఉదయ్ శంకర్ ఝా**





**మంచిర్యాల** హెల్త్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరికి అవసరమని కేర్ హెల్త్ఇన్సూరెన్స్ ఏపీ తెలంగాణ ఇన్చార్జ్ ఉదయ్ శంకర్జ అన్నారు.బుధవారం మంచిర్యాల బొమ్మరిల్లు కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఏజెంట్ మీట్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇప్పుడున్న పరిస్థితుల్లోప్రతి ఒక్కరికి హెల్త్ ఇన్సూరెన్స్అవసరమని,ప్రతి కుటుంబానికి హెల్త్ ఇన్సూరెన్స్పాలసీ అందేలా చూడాలని ఏజెంట్లను కోరారు. ఈ సమావేశంలో రీజినల్ బిజినెస్ హెడ్ శేఖర్ సీనియర్ ఏరియా హెడ్ సురేష్ ఉద్యోగులు విజయ్ జాల సతీష్ ఐలయ్య దేవకుమార్ సుజిత్ జాబ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్మన్ భాష శిక్షణ కోసం దరఖాస్తులు

**– జిల్లా ఉపాధి అధికారి తిరుపతిరావు**

**పెద్దపల్లి** రాష్ట్ర ప్రభుత్వం కార్మిక, ఉపాధి, శిక్షణ కర్మాగారాల శాఖ ద్వారా రిజిస్టరైనా తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్), ఫెడరల్ ఎంప్లాయిమెంట్ ఏజెన్సీ మధ్య కొనసాగుతున్న ట్రిపుల్ విన్ పార్టనర్ షిప్ లో భాగంగా జర్మన్ భాష శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు బుధవారం తెలిపారు. జర్మనీలో రిక్రూట్ అయ్యే నర్సుల కోసం జూన్ 10 లోగా జర్మన్ భాషా శిక్షణ లో ప్రత్యేక స్క్రీనింగ్, ఎన్రోల్మెంట్ ప్రోగ్రాం కోసం దరఖాస్తు చేసుకోవాలని, జిఎన్ఎమ్, బిఎస్సి కోర్సు చేసి ఉండి 21 నుండి 38 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉన్నవారు, తెలంగాణలో గుర్తింపు పొందిన కళాశాలల నుండి నర్సింగ్, ఐసీయూ, జెరియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, సైకియాట్రి, కార్డియాలజీ, నియో నాటల్, సర్జికల్ వార్డు మొదలగు వాటిలో కనీసం 3 సంవత్సరాల ప్రొఫెషనల్, క్లినికల్ పనిచేసిన అనుభవం కలిగిన వారితో పాటు జర్మన్ భాష నైపుణ్యం కలిగిన వాళ్ళు కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ బి-1 భాషా శిక్షణను భారతదేశంలో విజయ వంతంగా పూర్తి చేసిన తర్వాత జర్మనీలో నర్సింగ్ అసిస్టెంట్ గాను, జర్మనీలో బీ-2, గుర్తింపు పరీక్షను క్లియర్ చేసిన తర్వాత రిజిస్టర్డ్ నర్స్ గా ప్రమోట్ చేయబడతారని, కనీస జీతం 2300-2800 యూరోలు, ఓవర్ టైం అలవెన్సులు మినహాయించి ఇవ్వనున్నట్లు తెలిపారు. జర్మనీ భాషపై ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని, భాషా పరీక్ష విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత ఎ-2 పరీక్షలు క్లియర్ చేసిన తర్వాత 250 యూరోలు, బి-1 పరీక్షను క్లియర్ చేసిన తర్వాత 250 యూరోలు స్టైఫండ్ చెల్లించబడుతుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు టామ్ కమ్, జర్మన్ భాగస్వామ్యం ద్వారా వీసా, ఇమిగ్రేషన్ ప్రక్రియ, వన్-వే విమాన టికెట్లు ఉచితంగా అందించబడతాయని, ఇతర వివరాలకు 99088 30438, 89190 47600, 70323 79066, 84999 90304 నందు సంప్రదించాలని, లిలిలి.బినీఎఇ·నీఎ.బివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తిని తో పాటు టామ్ కామ్ మొబైల్ యాప్ నీ సందర్శించాలని జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు తెలిపారు.

# ఎన్ టి పి సి (డి టైప్ )అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**కమాన్ పూర్** ఐసీడీఎస్ ప్రాజెక్టు రామగుండం అర్బన్ సి డి పి ఓ స్వరూప రాణి, సూపర్ వైసర్ యు ఉప్పలత సూచన మేరకు బుదవారం నాడు ఎన్ టి పి సి, జ్యోతి నగర్, పి టి ఎస్ లోని డి టైప్ క్వార్టర్స్ అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. అంగన్వాడి టీచర్ కె సుజాత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యువరత్న పబ్లిక్ వెల్ఫేర్ సొసిటీ అధ్యక్షుడు జనగామ తిరుపతి పాల్గొన్నారు. పర్యావరణాన్ని కాపాడి జీవితాన్ని ఆనందమయం చేసుకుందాం అని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు పాటు పడాలి పిలుపునిచ్చారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కుంటాము అని, ప్రకృతి పట్ల మన కావ్యాన్ని నిర్వహిస్తామని, మన ఊరిని మన ఇంటిలా చూసుకుంటాము అని వ్యర్థ పదార్థాలతో కంపోస్టు తయారు చేసుకుంటాం అని ప్రతి ఇంటిలో ఆఫీసులో ఇంకుడు గుంతలు నిర్మిస్తామని మరియు మొక్కలని నాటుతామని , ప్లాస్టిక్ వాడకాన్ని గణనీయంగా తగ్గిస్తామని అని పొడి చెత్త, తడి చెత్తను వేరు చేస్తాను అని కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం మొక్కలు నటుదాం అని ప్రతిజ్ఞ చెపించారు. ఈ కార్యక్రమంలో డి టైప్ క్వాటర్ అంగన్వాడి టీచర్ కె సుజాత, ఆయ పుష్ప , మదన్ మోహన్ రావు విద్యార్థినిలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడింది: మాజీ మంత్రి డొక్కా



**అమరావతి :** వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని మాజీ మంత్రి డొక్కా వరప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ నాయకులు ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ ఆధారంగానే పలువురు ప్రముఖులను ప్రభుత్వం బెదిరింపులకు దిగిందని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతల ఫోన్లతో వారి వ్యక్తిగత సంభాషణలను రికార్డు చేశారని దుయ్యబట్టారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి నేతలతో పాటు మీడియా ప్రతినిధుల ఫోన్లను ట్యాపింగ్ చేసిన విషయం తెలిసిందే.

## తెలంగాణలో ఇక బీజేపీనే ప్రతిపక్షమా.?

బలహీనపడింది. బీజేపీ మాత్రం బలపడుతూ వస్తోంది. ఇప్పుడుటీడీపీ అసలు లేదు. బీజేపీ మేజర్ ప్లేయర్ గా ఎదిగింది. బండి సంజయ్ చీఫ్ గా ఉన్నప్పుడు పార్టీకి జవసత్వాలు వచ్చాయి. ఇప్పుడు మరింతగా మెరుగైన ఫలితాలు సాధించారు. ముందు ముందు తెలంగాణలో బీజేపీ జోరును అడ్డుకోవడం ఇతర పార్టీలకు అంత తేలిక కాదు. ఈ విషయంపై అవగాహన ఉండబట్టే రాజకీయ నేతలు బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపించే అవకాశం ఉంది. ముందు ముందు చేరికల్ని ప్రోత్సహిస్తే మరింత బలపడే అవకాశం ఉంది.

## ఇండి కూటమి నేతల కీలక భేటీ

ఓడిపోయారన్నారు. తమ కూటమిలోకి కొత్త పార్టీలు రావొచ్చునని ఆహ్వానించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం అన్ని పార్టీలు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో కూటమి ఐక్యంగా పోరాడిందన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడాలనుకునే ఏ పార్టీ అయినా కూటమిలోకి రావొచ్చునన్నారు. ఈ ఫలితాలు తనకు వ్యతిరేకంగా వచ్చినప్పటికీ మోదీ ప్రజల అభీష్టాన్ని మార్చాలని చూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండి కూటమి అందర్నీ ఆశ్చర్యపర్చేలా ఎన్నికల ఫలితాలు సాధించిన సంగతి తెలిసిందే. కూటమిలో పార్టీలు అన్ని కలిపి 234 సీట్లు గెలిచాయి. ప్రస్తుతం ఎన్డీఏలో ఉన్న చంద్రబాబు, నితీష్ కుమార్‌ను కూడా కలుపుకుంటే ప్రభుత్వం ఏర్పాటు చేయొచ్చని ఇండి కూటమి భావిస్తోంది. కానీ, వారు ఇద్దరూ ఎన్డీఏతో కలిసి సాగుతామని ఎన్డీఏ సమావేశంలో ప్రకటించారు.

## ఎన్డీఏ పక్షనేతగా నరేంద్ర మోదీ ఏకగ్రీవం

గంటకుపైగా కొనసాగిన ఎన్డీఏ కూటమి పార్టీల సమావేశం ఎట్టకేలకు ముగిసింది. ఈ సమావేశంలో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుపై చర్చించారు. ఎన్డీఏ కూటమిలోని 21 మంది పార్టీల అధినేతలు నరేంద్ర మోదీని ఎన్డీఏ పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ 21 మంది నేతల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జేడీయూ అధినేత నితీష్ కుమార్, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఉన్నారు. నేడు ఉదయం వీరంతా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూను కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఆహ్వానించాలని కోరనున్నారు. అయితే మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఈనెల 8 వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తారని ముందుగా ఊహాగానాలు వెలువడ్డాయి. కానీ దాని కంటే ముందే జూన్ 7 వ తేదీన సాయంత్రం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక బీజేపీకి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సరిపడినన్ని సీట్లు లేకపోవడంతో ఎన్డీఏ కూటమిలోని ఇతర పార్టీల మద్దతు ఇప్పుడు ఆ పార్టీకి కీలకంగా మారింది. ఈ క్రమంలోనే కూటమిలో బీజేపీ తర్వాత అధిక సీట్లు కలిగిన టీడీపీ, జేడీయూలు ఇప్పుడు కింగ్ మేకర్‌లుగా మారారు. దీంతో బాబు, నితీష్ నేతృత్వంలోని టీడీపీ, జేడీయూ పార్టీలను సంతృప్తి పరిచేందుకు బీజేపీ హై కమాండ్ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. ఇక 16 సీట్లు కలిగిన తెలుగుదేశం పార్టీ లోక్‌సభ స్పీకర్ పదవితోపాటు 3 కేబినెట్ పదవులు, మరో రెండు స్వతంత్ర్య మంత్రి పదవులు కోరినట్లు తెలుస్తోంది. ఇక 12 సీట్లతో కూటమిలో కీలకంగా ఉన్న మరో నేత నితీష్ కుమార్ కేంద్రంలో మూడు కేబినెట్ పదవులతోపాటు బీహార్ రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం.

## వైఎస్ఆర్‌సీపీ ముందు అనేక సవాళ్లు

నష్టపోయారు. ఇప్పుడు టీడీపీ అధికారంలోకి వచ్చినందున వారెవరూ కామ్ గా ఉండే అవకాశం లేదు.

### తప్పు చేసిన వాళ్లను వదిలేది లేదంటున్న టీడీపీ

టీడీపీ నుంచి వచ్చే ప్రతీకార రాజకీయాలను తట్టుకునేందుకు లీడర్,క్యాడర్ ఖచ్చితంగా సేఫ్ జోన్ చూసుకునేందుకు ప్రయత్నిస్తారు. అయితే వైసీపీలో ఉండటమే వారికి సేఫ్ అని పార్టీ అధినాయకత్వం నమ్మించాల్సి ఉంది వైసీపీ ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరిగాయని టీడీపీ నేతలు ఆరోపిస్తూ వచ్చారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలకు భూముల కొనుగోళ్ల అంశంలో భారీ స్కాం జరిగిందని విచారణ జరిపిస్తే అప్పట్లో ఎమ్మెల్యేలుగా ఉన్న అరవై మంది జైలుకు వెళ్తారని ప్రకటనలు చేశారు.వీరిలో దాదాపు అందరూ ఓడిపోయారు. ఇప్పుడు టీడీపీ వైపు నుంచి వచ్చే దాడిని తట్టుకోవడం అంత సులువు కాదు.

### గ్రామ స్థాయి రాజకీయాల్లో మరింత కష్టం

ఇక గ్రామ స్థాయి రాజకీయాల గురించి చెప్పాల్సిన పని లేదు. ప్రతీ గ్రామంలోనూ టీడీపీ, వైసీపీ క్యాడర్ మధ్య తీవ్ర స్థాయి వివాదాలున్నాయి. ఈ క్రమంలో టీడీపీ నేతలకు అధికారం అండగా ఉంటుంది. వైసీపీ నేతలకు రాజీపడటం తప్ప మరో మార్గం ఉండదు. రాజీ పడాలంటే పార్టీ మారిపోవాల్సి ఉంటుంది. ఇలాంటివి రాజీపడలేని స్థాయిల్లో ఉంటాయి కాబట్టి క్యాడర్ ను కాపాడుకోవడం వైసీపీకి అంత తేలిక కాదని అనుకోవచ్చు. ఎందుకంటే ఆ పార్టీ ముఖ్య నేతలు కూడా ప్రశాంతంగా ఉండలేరు.

### వైసీపీ హయాంలో తీవ్రంగా నష్టపోయిన నేతలు

జగన్మోహన్ రెడ్డి పాలనలో టీడీపీ నేతల్ని ఘోరంగా వేధించారని అంటున్నారు. జేసీ దివాకర్ రెడ్డి కుటుంబం వ్యాపారాలన్నీ కోల్పోయింది. గొట్టిపాటి రవి, ఏలూరు సాంబశివరావు సహా ఇతర ముఖ్య నేతలు తమ వ్యాపారాలను వదిలేసుకోవాల్సి వచ్చింది. ఆర్థికంగా నష్టపోయారు. అదే సమయంలో జగన్ లిక్కర్ బిజినెస్ చేశారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో దొరికిన గోవా మద్యం అంతా లోకల్ లో తయారు చేయించారని అనుమానిస్తున్నారు. మద్యం బ్రాండ్లు అన్నీ బినామీలవేనని అన్నీ బయటకు తీస్తామంటున్నారు. ఇసుక విషయంలో ఇప్పటికే సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఇలా అనేక విషయాల్లో విచారణలు చేయడానికి అవకాశం ఉంది.

### పరిమిత బలం - ఎవరి సపోర్టూ లభినంచని పరిస్థితి

అధికారంలో ఉండి ప్రతిపక్ష నేతలను వేధించిన తర్వాత అధికారం కోల్పోతే జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ఈ పరిస్థితిని ఊహించి హింస జరగకుండా ప్రత్యేక బలగాలను ఈసీ ఏపీ మొత్తం మోహరించింది. ఆవేశంలో జరిగే దాడుల్ని ఆపగలరు కానీ అధికారం ఉపయోగించి చేసే దాడుల్ని ఆపలేరని వైసీపీ ఇప్పటికే నిరూపించింది. దాన్ని టీడీపీ అనుసరిస్తే కాచుకోవడం చాలా కష్టమే అనుకోవచ్చు.

## బీజేపీ విజయానికి కేసీఆరే కృషి చేసారు

బీఆర్ఎస్ఓట్లను హరీశ్రావు బీజేపీకి బదిలీ చేయించారని ఆరోపించారు. అందుకే బీఆర్ఎస్ఓటింగ్16.5 శాతానికి పడిపోయిందన్నారు. అచేతనావస్థలో బీఆర్ఎస్ఉందని, ఆ పార్టీకి మిగిలింది బూడిదే అంటూ విమర్శించారు.

కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు తమ వ్యవహారశైలిని మార్చుకోవాలని రేవంత్ హితవు పలికారు. మరోవైపు, బీజేపీపైనా విమర్శలు గుప్పించారు రేవంత్ రెడ్డి. మోడీ కాలం చెల్లిందని ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో మోడీ గ్యారంటీని దేశ ప్రజలు తిరస్కరించారని తెలిపారు. ప్రధాని పదవికి తక్షణమే మోడీ రాజీనామా చేయాలన్నారు. మోడీ రాజీనామా చేయాలని కాంగ్రెస్డిమాండ్చేస్తుందన్నారు సీఎం రేవంత్. రాముడి పేరుతో రాజకీయం చేసిన బీజేపీని ఆ దేవుడు కూడా క్షమించలేదంటూ విమర్శించారు.

### చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి రేవంత్ వెళ్తారా?

తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా పార్టీ గెలుపు ఓటములకు తానే బాధ్యుడినన్న రేవంత్ తన జిల్లా అయిన మహబూబ్‌నగర్‌లో పార్టీ ఓటమికి తాను బాధ్యత వహిస్తున్నట్లు చెప్పారు. ఏపీలో ఏ ప్రభుత్వం వచ్చినా సామరస్యంగానే సమస్యలు పరిష్కరించుకుంటామని తాను గతంలోనే చెప్పానన్నారు. చంద్రబాబు ప్రమాణస్వీకారానికి ఆహ్వానిస్తే తప్పకుండా వెళ్తానని స్పష్టం చేశారు. మరోవైపు, ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి ఉత్సవాలను నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## 'గ్రూప్-1' పరీక్ష యథాతథం

రాష్ట్రంలో జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షను వాయిదావేయాలంటూ ఎం.గణేశ్, భూక్యా భరత్‌లు జూన్ 1న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జూన్ 9న ఇంటెలిజెన్స్ బ్యూరోలో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-1, ఎగ్జిక్యూటివ్ పోస్టులకు స్క్రీనింగ్ పరీక్ష ఉండటంతో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను వాయిదావేయాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై జూన్ 4న జస్టిస్ పుల్లా కార్తీక్ విచారణ చేపట్టారు.

ఈ సందర్భంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ తెలంగాణలో కేవలం 2 ఇంటెలిజెన్స్ పోస్టులకు 700 మంది అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని, అదే గ్రూప్-1 పోస్టులకు 4 లక్షలకు పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. కేవలం కొంత మంది ప్రయోజనాల కోసం లక్షల మంది భవిష్యత్తును పణంగా పెట్టడం సరికాదన్నారు. కమిషన్ న్యాయవాది వాదనలతో న్యాయమూర్తి ఏకీభవించారు. దీంతో ప్రిలిమ్స్ పరీక్ష వాయిదా వేయడానికి నిరాకరిస్తూ.. దీనిపై కమిషన్ తుది నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ కేసు విచారణను ముగించింది.

## నైరుతి ఎఫెక్ట్..హైదరాబాద్‌లో భారీ వర్షం

చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో వర్షం పడింది. మాదాపూర్‌లోని ప్రధాన రహదారులపై వర్షపు నీరు నిలవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. నెక్టార్ గార్డెన్, శిల్పారామం రహదారులపై వర్షపునీరు పొంగిపొర్లింది. మాదాపూర్ నుంచి కేపీహెచ్‌బీ వెళ్లే మార్గంలో, జూబ్లీహిల్స్ నుంచి హైటెక్ సిటీ వెళ్లే మార్గంలో ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. మదాపూర్ మౌండ్ స్పేస్ సర్కిల్ నుంచి ఐకియా, గచ్చిబౌలి బయోడైవర్సిటీ మార్గంలోనూ భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వరదనీరుతో ట్రాఫిక్ జామ్ అయిన ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు అవసరమైన చర్యలు చేపడుతున్నారు.మరోవైపు, మేడ్చల్, కండ్లకోయ, కృష్ణాపూర్, దుండిగల్, గండి మైసమ్మ, లింగంపల్లి, బహదూర్పురా, బార్కస్, ఉప్పుగూడ, ఎల్బీనగర్, అబ్దుల్లాపూర్మేట్, శేరిలింగంపల్లి నియోజకవర్గం పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. ఇక, సంగారెడ్డి జిల్లాలోని ఏకధాటిగా కుండపోత వాన కురిసింది. సంగారెడ్డి, పోతిరెడ్డిపల్లి, కంది, పటాన్‌చెరు, మామిడిపల్లిలో వర్షం పడింది. యాదాద్రి భువనగిరి జిల్లాలోలో యాదాద్రి దేవాలయం పరిసర ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. కాసేపు వడగండ్ల కూడా పడ్డాయి. యాదగిరిగుట్ట, ఆలేరు, రాజపేట, తుర్కపల్లి, బొమ్మలరామారం, మోటకొండూర్ మండలాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో వాతావరణం చల్లగా మారిపోయింది. బుధవారం తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడతాయని హైదరాబాద్వాతావరణ శాఖ తెలిపింది. మరో రెండు రోజులు ఇవే పరిస్థితులు కొనసాగే అవకాశం ఉంటుందని పేర్కొంది. వర్షంతపాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వెల్లడించింది.

## లోక్ సభ రద్దు

కొనసాగాలని మోదీని కోరారు. అనంతరం కొద్ది గంటలకే 17వ లోక్‌సభను రద్దయినట్టు రాష్ట్రపతి భవన్ నుంచి ఒక ప్రకటన వెలువడింది."జూన్ 5వ తేదీ 2024న కేంద్ర మంత్రివర్గం చేసిన సిఫారసు మేరకు రాజ్యాంగంలోని 85వ నిబంధన సబ్-క్లాజ్ (2) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ 17వ లోక్‌సభను రద్దు చేస్తున్నాను" అని రాష్ట్రపతి భవన్ నుంచి వెలువడిన ప్రకటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ పేర్కొన్నారు. కాగా, ప్రస్తుత లోక్‌సభ రద్దు కావడంతో 18వ లోక్‌సభ ఏర్పాటుకు, కొత్త ప్రభుత్వం కేంద్రంలో పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. షెడ్యూల్ ప్రకారం 17వ లోక్‌సభ గడువు జూన్ 16వ తేదీతో ముగియాల్సి ఉంది.

## ఇండియా కూటమి అధికారం చేపడుతుందని అర్థంలేని మాటలు

తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరిస్తే వెంటపడి పని చేయిస్తామన్నారు. స్వతంత్ర భారత చరిత్రలో నెహ్రూ తర్వాత మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపడుతోంది మోదీ మాత్రమే అన్నారు.

## జగన్ను ప్రజలు తిరస్కరించారు

**శ్రీకాకుళం** ఆమదాలవలస ఎమ్మెల్యే కూన.రవికుమార్ మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యలో అరాచకాలకు తావులేదు. జగన్మోహన్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధిచెప్పారు. జగన్మోహన్ రెడ్డికి ప్రజలు ఒక్క చాన్స్ అంటే ఒక్కటే ఇచ్చారు. ఎపి లో ప్రజల తీర్పు మంచి జగన్ అండ్ కో కు కనువిప్పు. జగన్మోహన్ రెడ్డిని ప్రజలు తిరస్కరించారు. జగన్మోహన్ రెడ్డి పాలన లో మొదటి బాధితుడిని నేనే. జగన్మోహన్ రెడ్డి పాలన లో అన్ని వ్యవస్థలు నాశనము అయ్యాయి. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలకు చేసిన పనులకు సంబంధం లేదు. గతంలో టిడిపి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసింది. జగన్మోహన్ రెడ్డి కల్లబొల్లి మాటలను నమ్మలేదు. వాలంటీర్ల వ్యవస్థ నీకు పాడె కట్టింది. 13 లక్షల అప్పు చేసి రాష్టాన్ని జగన్మోహన్ రెడ్డి అప్పుల పాలు చేశారు. రైతులను కూడా జగన్మోహన్ రెడ్డి ఇబ్బంది పెట్టారు. కూటమి జట్టు బాగానే కలిసివచ్చింది. శ్రీకాకుళం జిల్లా ప్రజలు సునామీ సృటించసారు. ఆమదాలవలస చరిత్రలో మంచి విజయం నాకు ప్రజలు అందించారు. జగన్ సిఎం అయ్యాకా నామీదే పోలీస్ స్టేషన్లో కేసులు స్టార్ట్ చేసారు. స్పీకర్ దొంగ సర్టిఫికెట్ వ్యవహారం కూడా తెలుస్తామని అన్నారు.

## నా ఓటమికి నేనే కారణం..నాదే బాధ్యత

**- మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్**

**పామర్రు** నా ఓటమికి నేనే కారణం.. నేనే బాధ్యత వహిస్తా నని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్‌అన్నారు. జనసేన, టిడిపి, బిజెపి పార్టీలు కలిసి అబద్దాలు చెప్పి ... ప్రజలను తప్పుదో పట్టించారు .

అబద్ధ వాగ్దానాలు చేయటం తెలుగుదేశం పార్టీకి అలవాటు. ఈ నియోజకవర్గంలో గాని.. రాష్ట్రంలో గాని తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోతే నిలదీస్తాం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అబద్ధాలను ఎప్పుడూ నిజం చేయదు. ప్రజల నుంచి వైఎస్ఆర్సిపికి ఎందుకు ఇంత వ్యతిరేకత వచ్చింది అనే దానిపై విశ్లేషించు కున్నాం. పరిపాలనలో ఏ విధమైన లోపాలు జరిగాయి.. ప్రజలు ఈ విధంగా ఎందుకు తీర్పు ఇచ్చారననే దానిపై నేరుగా ప్రజల్లోకి వెళ్లి ప్రజలతో మాట్లాడి దీనిపై అధ్యయనం చేస్తాం. రాబోయే కాలంలో ప్రజలకు మంచి సేవలు కృషి చేస్తాం . పామర్రు ఓటమికి నాదే బాధ్యత. పామర్రు లో నూతనంగా శాసనసభ్యులుగా ఎన్నికైన వర్ల కుమార్ రాజా కు నా హృదయపూర్వక శు భాకాంక్షలు. పామర్రు నియోజకవర్గానికి మంచి పరిపాలన ని కోరుకుంటున్నానని అన్నారు.

## అందించాలశ్రీకాళహస్తి స్వామిఅమ్మవార్లను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి** తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తాజాగా గెలుపొందిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరని దర్శించుకున్నారు.

ఆలయ ఈవో నాగేశ్వరరావు ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద పూర్ణకుంభంతో సాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయగా బొజ్జల సుధీర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు, దర్శన అనంతరం బొజ్జలసుధీర్ రెడ్డికి గురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద వేద పండితులు ఆశీర్వాదం ఇచ్చారు. ఆలయ అధికారులు స్వామి వారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందజేసారు.బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే మొట్టమొదటిసారిగా నేడు శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నానని, తన గెలుపుని తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తమ యువ నాయకుడు లోకేష్ బాబుకు అంకితం చేస్తున్నామన్నారు, నియోజకవర్గం అభివృద్ధి దిశగా కార్యాచరణ చేపడతామని, ఆలయంలో జరిగే అవినీతిపై ప్రక్షాళన జరిపించి ప్రశాంతపు వాతావరణంలో భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకున్న విధంగా కార్యాచరణ చేపడతామని తెలియజేశారు.

## అప్పన్న సన్నిధిలో గంటా శ్రీనివాసరావు

**సింహాచలం** సింహాద్రి అప్పన్న ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దర్శించుకున్నారు. గంటా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు వై. సి. పి. ప్రభుత్వానికి బాగా బుద్ధి చెప్పారు.. జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వస్తాడు అనుకోవడం లేదు. మ్యానిఫెస్టో లో పెట్టిన అంశాలతో పాటు, సింహాచలం దేవస్థానం భూముల సమస్య కూడా పరిష్కరించాడానికి కృషి చేస్తాం. పోలింగ్ రోజు ప్రక్క రాష్ట్రల నుండి ప్రజలు వొచ్చిన తీరు చూస్తే అప్పుడే వారు వంసై దే అన్నట్లుగా అనిపించింది.

ఒక జాతరకు పల్లెటూర్ల నుండి కుంటుంబాలు ఎలాగైయితే వస్తారో, కూటమికి ఓట్లు వెయ్యడానికి అలా తరలి వొచ్చారు. తమ నాయకుడు చంద్రబాబు నాయుడినిఒక క్రిమినల్ లాగ అర్ధరాత్రి అరెస్ట్ చెయ్యడాన్ని కూడా ప్రజలు గమనించి, కసితో బాబుని గెలిపించారు... జగన్ మోహన్ రెడ్డి ముందున్నవి రెండే.. ఒకటి రాజకీయాలను వొదిలేయడం, వ్యాపారాలను చూసుకోవడం, రెండు ఆయన పార్టీలో ఓడిపోయినా మంత్రుల కోసం పరామర్శ, పాదయాత్ర చేసుకోవడం మంచిది. భీమిలి చరిత్రలో రికార్డ్ స్థాయిలో మెజారిటీ ఇవ్వడం అక్కడ ప్రజలకు నేను ఋణం తీర్చుకుంటానని అన్నారు.

### ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి

## లోయలో బడిన ఆర్టీసీ బస్



**వికారాబాద్** ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనన్ని తప్పించబోయి అదుపు తప్పి లోయలోపడిన సంఘటన కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకొంది ఎస్సై స్రవంతి తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ డిపో ఆర్టీసీబస్ తొర్మమిడి నుండి కోటపల్లి వికారాబాద్ వెళుతున్న సమయంలో మండల పరిధిలోని లింగంపల్లి చౌరస్తాలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం తప్పించ బోయి కల్వర్టు మీదుగా లోయలో బోల్తా పడింది బస్సు లో ఉన్నవారికి ఎలాంటి ప్రమాదం వాటిళ్ళలేదుకానీ ఎదురాగా వచ్చిన ద్విచక్ర వాహన దారుడు కొనింటి అంజయ్య,(40) తండ్రి లాలయ్య, నివాసం కుక్కింద ధరూర్ మండలం గా గుర్తియ్యడం జరిగిందని ఇతన్ని తలకు దెబ్బతగిలి తీవ్ర రక్త స్రావం కావడంతో సమీపంలోని తాండూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మార్గ మధ్యంలో మృతి చెందారు... మృతుడి భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడాం జరిగిందని పోలీసులు తెలిపారు.

## మీర్పేట్ పీఎస్ ముందు అందోళన




**రంగారెడ్డి** రంగా రెడ్డి జిల్లా మీర్పేట్ వినాయక హిల్స్ మహిళా హత్య కేసులో నిందితులకు శిక్ష పడలేదంటూ మృతురాలి కుటుంబ సభ్యులు మీర్పేట్ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. హత్య జరిగి 24 గంటలు అవుతున్న ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు.కేసును తప్పుదోవ పట్టిస్తూ ముగ్గురిలో ఒకరిని మాత్రమే అరెస్టు చేయడమైందని ఆందోళన చేపట్టారు.

## కుక్కల దాడిలో బాలుడి మృతి

**మియాపూర్** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి మక్తా లో విషాదం నెలకొంది. మియాపూర్ లో భిక్షాటన చేస్తున్న కుటుంబానికి చెందిన బాలుడు సాత్విక్ (6) ఆడుకుంటూ వెళ్లి నిన్న రాత్రి నుండి కనబడకుండా పోయాడు.బుధవారం ఈరోజు ఉదయం మక్తా లోని నిర్మానుష్య ప్రాంతం లో బాలుడి మృతదేహం లభ్యం అయింది. స్థానికుల ఇచ్చిన సమాచారం తో ఘటన స్థలికి చేరుకున్న మియాపూర్ పోలీసులు, బాలుడి వొంటి పై కుక్కలు దాడి చేసిన కాట్లను గుర్తించారు. డంపింగ్ యార్డ్ కావడంతో అక్కడ అధికంగా కుక్కలు ఉన్నట్లు సమాచారం.పోలీసులు రూసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### మహిళపై యువకుడి దాడి.. పరిస్థితి విషమయం

**మేడ్చల్** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి గండి మైసమ్మ దగ్గర మహిళపై యువకుడు కత్తితో దాడి చేసాడు. మహిళా పరిస్థితి విషమంగా వుండడంతో , చికిత్స నిమిత్తం మల్లారెడ్డి హాస్పిటల్ కు తరలించారు. తరువాత నిందితుడు ఆత్మహత్య కు ప్రయత్నించాడు. అతడిని అరుంధతి హాస్పిటల్ కు తరలించారు.

## అప్పన్నను దర్శించుకున్న సీఎం రమేష్ దంపతులు

**సింహాచలం :** సింహాద్రి అప్పన్న ను అనకాపల్లి ఏం. పి. సి. ఏం. రమేష్ దంపతులు దర్శించుకున్నారు. గర్భగుడిలో ప్రత్యేకపూజలు చేసారు. వేదపండితులు అయనకు వేదాశీర్వచనం చేసారు.రమేష్ మాట్లాడుతై ఆ సింహాద్రి అప్పన్న ఆశీస్సులతో మమ్మల్ని గెలపించిన సందర్భంగా దర్శించుకోవడానికి వొచ్చాము.. కూటమికి మంచి విజయాన్ని స్వామి చేకూర్చారు . దేశంలో, రాష్ట్రంలో ప్రజలందరకు మంచి జరగాలని స్వామి ని కోరుకున్నాను. అనకాపల్లి జిల్లా కు కూడా మంచి అభివృద్ధి చేసేటట్లు కోరుకున్నాను. పంచగ్రామాల భూ సమస్య భూసమస్య చాలా పాతసమస్య, దాని విషయంలో లోతుగా ఆలోచించి పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు.

## ప్రజా తీర్పుతో ఆశ్చర్యం, బాధ కలుగుతోంది

**- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**

**నెల్లూరు** సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం అయన మీడియాతో మాట్లాడారు. ప్రజల తీర్పు తో ఆశ్చర్యం కలుగుతోంది.. బాధ కూడా కలుగుతోంది.ఇచ్చిన హమీల ను జగన్ నెరవేర్చారు. పాలనలో ఎన్నో సంస్కరణలను జగన్ తీసుకొచ్చారు.

కానీ ప్రజా తీర్పును అందరూ గౌరవించాలి. వైసిపి నేతల కోసం పనిచేసిన వారందరికీ కృతజ్ఞతలు.అధికారం ఉన్నప్పుడు ప్రజలతో ఏ విధంగా మమేకమయ్యామో. అధికారంలో లేనప్పుడు కూడా ప్రజలతోనే ఉంటాం. పార్టీ కోసం పనిచేసిన నేతలు.. కార్యకర్తలకు అండగా ఉంటాం. ఎవరూ అధైర్య పడాల్సిన పనిలేదని అన్నారు.
ఓటమికి కారణాలను సమీక్షించుకుని ముందుకు వెళతాం. ప్రజలు ఎందుకో ఈసారి వైసీపీ వైపు మొగ్గు చూపలేదు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా.. కుటుంబ సభ్యులుగా భావించి అండగా ఉంటామని అన్నారు.

## సుదీర్ఘ పోరాటం అనంతరం అమరావతిలో దీక్షా శిబిరాల ఎత్తివేత

**అమరావతి :** ఐదేళ్లుగా రాజధాని నినాదాలతో హోరెత్తిన అమరావతిలో దీక్షా శిబిరాల ఎత్తివేతకు రంగంసిద్ధమయింది. అక్కడి దీక్షా శిబిరాలను ఎత్తివేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 2019 డిసెంబర్ 17న జగన్ మూడు రాజధానుల ప్రకటన చేయడంతో రైతులు అమరావతి ఉద్యమం చేపట్టిన విషయం తెలిసిదే. ఎన్నో రకాలుగా ఆందోళనలు చేసినా,కోర్టుకెళ్లినా వైసిపి ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు.. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించడంతో అమరావతి రైతులంతా సంబరాలు చేసుకుని ఉద్యమాన్ని విరమించారు.




## కల్కి ట్రైలర్ జూన్ 10న విడుదల

### ఆసక్తి పెంచుతున్న మూవీ ప్రమోషన్స్

ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఎన్నికల ఫలితాలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ట్రెండ్ అవుతున్నాయి. వాటితో పాటు 'కల్కి' హ్యాష్ ట్యాగ్ కూడా ఎక్స్‌లో ట్రెండింగ్ అవుతోంది. దీనికి కారణం సినీప్రియులను ఖుష్ చేస్తూ.. 'కల్కి 2898 ఏడీ' చిత్రబృందం ఓ అప్‌డేట్‌ను పంచుకోవడమే. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ ఓ క్రేజీ అప్‌డేట్‌ను పంచుకుంది మూవీ యూనిట్. ఈ సినిమా ట్రైలర్ జూన్ 10న విడుదల చేయనున్నట్లు తెలుపుతూ ఓ కొత్త పోస్టర్‌ను షేర్ చేసింది. ఇప్పటికే విడుదలైన దీని టీజర్, ప్రత్యేక వీడియోలు విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలు పెంచేశాయి. ఇప్పుడు ట్రైలర్ వాటిని రెట్టింపు చేయడం ఖాయమని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. ట్రైలర్‌ను థియేటర్‌లో ప్రదర్శించనున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఏపీలో ఎక్కువ థియేటర్‌లలో దీన్ని ప్రదర్శించాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. జూన్ 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. దీంతో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను భారీ స్థాయిలో దీన్ని నిర్వహించాలని ఎ÷-లాన్ చేస్తున్నారని సమాచారం. అది కూడా ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్వహించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు కల్కి టీమ్ ప్రమోషన్ జోరు పెంచింది. సినీ సెలబ్రిటీల పిల్లలకు ఈ సినిమాలోని బుజ్జి, భైరవాల గిఫ్ట్‌లను పంపుతోంది. ఇప్పటికే రామ్ చరణ్, మహేశ్‌బాబు కుమార్తెలు ఈ బహుమతి అందుకోగా.. తాజాగా స్టార్ హీరో యశ్ పిల్లలు కూడా బుజ్జి-భైరవ స్టికర్లు అందుకున్నారు. త్వరలోనే మరికొంతమంది ఈ బహుమతులు అందుకోనున్నారు. ప్రచారంలో భాగంగానే తాజాగా 'బుజ్జి అండ్ భైరవ' పేరుతో టీమ్ యానిమేటెడ్ సిరీస్ తీసుకొచ్చింది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ సిరీస్‌కు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది. ప్రభాస్ సరసన దీపిక పదుకొణె నటిస్తుండగా.. సీనియర్ హీరో కమల్‌హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. అలాగే అమితాబ్ బచ్చన్, పశుపతి, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# బెంగాల్ రాజకీయాల్లో నటి రచన మోత

### - టిఎంసి ఎంపిగా అఖండ విజయం



తెలుగులో పలు సినిమాల్లో నటించి మెప్పించిన బెంగాలీ నటి రచన బెనర్జీ అక్కడి రాజకీయాల్లో చరిత్ర సృష్టించింది. తొలి ప్రయత్నంలోనే మరో నటి బీజేపీ అభ్యర్థి లాకెట్ ఛటర్జీపై 70 వేల ఓట్ల మెజార్టీ తేడాతో విజయం సాధించి వార్తల్లో నిలిచింది. బెంగాలీలో సుమారు 200 వరకు చిత్రాల్లో నటించిన రచన ఓడియాలోనూ ఎక్కువ చిత్రాలు చేసి మంచి పేరు తెచ్చుకుంది. ఆ తర్వాత తెలుగు, తమిళ, కన్నడ, హిందీ చిత్రాలలోనూ నటించింది. గతంలోనూ తెలుగు సినిమాల్లో నటించిన నవనీత్ రానా మహారాష్ట్ర అమరావతి నుంచి ఎంపీగా గెలిచిన విషయం అందరికి తెలిసిందే. తెలుగులో ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో జేడీ చక్రవర్తి హీరోగా వచ్చిన నేను ప్రేమిస్తున్నాను అనే చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రచనా బెనర్జీ ఇక్కడ డజన్‌కు పైగానే చిత్రాలు చేసింది. వీటిలో చిరంజీవితో బావగారు బాగున్నారా, బాలకృష్ణతో సుల్తాన్ వంటి సినిమాలతో పాటు కన్యాదానం, పిల్ల నచ్చింది, ఎస్వీ కృష్టారెడ్డి అభిషేకం చిత్రాల్లో నటించి తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు దక్కించుకుంది. తెలుగులో చివరగా 2002లో వచ్చిన లాహిరి లాహిరిలో సినిమాలో సుమన్ సరసన నటించిన రచన ఆ తర్వాత తెలుగులో కనిపించ లేదు. తన రాష్ట్రంలో సినిమాలు, టీవీ షోలతో బీజీ అయింది. దీదీ నెం1 అనే టెలివిజన్ షోతో పశ్చిమ బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా అద్భుతమైన పేరు తెచ్చుకున్న రచన రెండు మూడు నెలల క్రితమే సీఎం మమతా బెనర్జీ సమక్షంలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరి సంచలనం సృష్టించింది. ఆ వెంటనే వచ్చిన లోక్‌సభ ఎన్నికల్లో హుగ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచింది. ఈ క్రమంలో తన ప్రత్యర్థి బీజేపీ పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ లాకెట్ ఛటర్జీపై 70 వేల ఓట్ల మెజార్టీతో గెలవడం విశేషం.

# చేజారిన దేవదాసు పార్వతి పాత్ర

### ఆనాటి జ్ఞాపకాలు నెమరేసుకున్న షావుకారు జానకి



అనుకోకుండా వచ్చిన అవకాశం...అనుకోకుండానే చేజారింది. షావుకారు జానకి విషయంలో దేవదాసు చిత్రం సమయంలో జరిగింది. నిజానికి తొలుత షావుకారు జానకిని పార్వతి పాత్రకు ఎంపిక చేశారు ఏమయ్యిందో కానీ తరవాత సావిత్రిని ఎంపిక చేశారు. మొత్తానికి చిత్ర పరిశ్రమలో ఎవరి అదృష్టం ఎలా, ఎప్పుడు తలుపు తడుతుందో ఎవరూ చెప్పలేరు. ఒక్క సినిమా చాలు నటుల జీవితాలు మారిపోవడానికి. 'షావుకారు' చిత్రాన్నే తన ఇంటి పేరుగా మార్చుకుని ఎన్నో అద్భుతమైన పాత్రల్లో మెప్పించారు జానకి. ఇక అక్కినేని నాగేశ్వరరావు నటించిన 'దేవదాసు' గురించి చెప్పడానికి పదాలు సరిపోవు. దేవదాసుగా అక్కినేని, పార్వతిగా సావిత్రి ఆ పాత్రల్లో జీవించేశారు. అయితే, ఈ పాత్రకు తొలుత అనుకున్నది షావుకారు జానకినేనట. ఓ సందర్భంలో దీని గురించి జానకి పంచుకున్నారు. 'దేవదాసు' ప్రారంభంచనున్న కాలంలో ఒకనాడు నిర్మాత డి.ఎల్.నారాయణ, రచయిత సముద్రాల మా ఇంటికి వచ్చారు. విషయం వివరించి, నన్ను పార్వతి పాత్ర ధరించమన్నారు. నాగేశ్వరరావు దేవదాసుగా నటిస్తారని, తక్కిన పాత్రలను ఇంకా నిర్ణయించలేదని చెప్పారు. నేను చాలా సంతోషించాను. నాకు గొప్పపాత్ర లభించిందని తెగ సంబరపడి పోయాను. అందుకు వారికి ధన్యవాదాలు కూడా తెలిపాను. 'ఓ దేవదా..' పాట రికార్డయితే, ఆ పాటను టేప్ రికార్డులో పంపారు. నేను వింటూ రోజూ సాధన చేయటం మొదలు పెట్టా. షూటింగ్ తేదీలను కూడా ఖరారు చేశారు. ఒకరోజు ఒకాయన మా ఇంటికి వచ్చి 'ఆ సినిమాకి నేను ÷నాన్స్ చేస్తున్నా. 'దేవదాసు'లో పార్వతి మీరు కాదు.

ఇంకొక నటి చేస్తున్నారు' అని చెప్పి టేప్ రికార్డరు పట్టుకుపోయారు. నేను చాలా కుంగిపోయాను. ఆ తర్వాత ఆ పాత్రను సావిత్రి చేస్తున్నట్లు విన్నాను. అయితే, సినిమా చూశాక, ఒక గొప్ప నటి పార్వతి పాత్రలో అద్భుతంగా రాణించిందని సావిత్రిని మనసారా కౌగిలించుకొని, అభినందిచాను' అంటూ పార్వతి పాత్రను తాను చేయకపోవడం వెనుక కారణాన్ని చెప్పుకొచ్చారు.

# కాంతారాలో మెప్పించిన సప్తమి గౌడ

### వాక్సిన్ వార్‌లో కీలక భూమిక



కన్నడ నటుడు రిషబ్ శెట్టి దర్శకత్వం వహించి, కథానాయకుడిగా నటించిన 'కాంతారా' ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఒక్క కన్నడంలోనే కాకుండా, ఆ సినిమా తెలుగుతో పాటు, మిగతా భాషల్లో సూపర్ డూపర్ హిట్ అయింది. అందులో రిషబ్ శెట్టి సరసన సప్తమి గౌడ అనే ఆమె కథానాయకురాలిగా నటించింది. రిషబ్ శెట్టి తో పాటు, సప్తమి గౌడకి కూడా మంచి పేరు వచ్చింది ఆ సినిమాలో. ఒక ప్లలెటూరి అమ్మాయిగా, తరువాత ఫారెస్ట్ గార్డు గా సెలక్టు అయి, తన ఊరి వాళ్ళకి వ్యతిరేకంగా పోరాడాల్సి వచ్చినప్పుడు, ఎటువంటి భావోద్వేగాలు ఉంటాయి, అవన్నీ చక్కగా చేసి చూపించింది సప్తమి గౌడ. ఆ సినిమాలో రిషబ్ శెట్టికి జోడీగా నటించిన సప్తమి గౌడకి అది రెండో సినిమా. అంతకుముందు ఆమె 'పాప్ కార్న్ మంకీ టైగర్' అనే సినిమా మాత్రం చేసింది. రెండో సినిమా అయినా ఎంతో అనుభవం వున్న నటిలా చాలా చక్కని నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది సప్తమి గౌడ.'కాంతారా' తరువాత సప్తమి గౌడ 'వాక్సిన్ వార్' అనే సినిమాలో నటించింది. ఇది దక్షిణాది భాషలతో పాటు, హిందీలో కూడా నిర్మించారు, అక్కడ కూడా విడుదల చేశారు. ఇది ఒక వైద్య వృత్తికి సంబందించిన సినిమా. ఇందులో కోవిడ్ వ్యాధి వచ్చినప్పుడు ఆ వ్యాధి నివారణ కోసం శాత్రవేత్తలు ఎలా వ్యాధిని కనిపెట్టారు, వారికి కలిగిన అవరోధాలు, ఇంకా అటువంటి విషయాలతో ఈ సినిమా నిర్మించారు. వివేక్ అగ్నిహోత్రి ఈ సినిమాకి దర్శకుడు. ఈ సంవత్సరం ఆమె సినిమా 'యువ' కూడా విడుదలైంది. మార్చి 29న విడుదలైన ఈ సినిమాకి మిశ్రమ స్పందన లభించింది. 'కేజీఎఫ్' , 'సలార్' లాంటి సినిమాలు నిర్మాణం చేసిన హోంబలే ఫిలిమ్స్ ఈ సినిమాకి నిర్మాతలు కావటం విశేషం. ఈ సినిమాకి విమర్శకుల దగ్గరనుండి మంచి ప్రశంశలు వచ్చాయి. ఇది ఒక యాక్షన్ డ్రామాగా తెరకెక్కింది. సప్తమి గౌడ సామాజిక మాధ్యమాల్లో ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్ లో చాలా చురుకుగా ఉంటూ ఉంటుంది. ఎప్పటికప్పుడు తన తాజా ఫోటోలను తీసుకుంటూ అభిమానులకి వాటిని షేర్ చేస్తూ ఉంటుంది.

ఈమధ్యనే బెంగుళూరులో వర్షం పడుతుంటే అటు ఇటు తిరుగుతున్నాను అంటూ కొన్ని ఫోటోలు షేర్ చేసింది సప్తమి గౌడ.



# ఆగని అక్రమ నిర్మాణాలు

- పట్టించుకోని జిహెచ్ఎంసి కమిషనర్
- మున్సిపల్ శాఖను అవినీతిలో ముంచుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- తూతూమంత్రంగా మున్సిపల్ అధికారుల పాలన
- అక్రమాలను పట్టించుకోని సీసీపీ, జోనల్ కమిషనర్
- ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ శాఖలో ఇంత అవినీతా
- ఇష్ట రాజ్యాంగ అనుమతులు లేకుండా అదనపు అంతస్థులు
- రహదారులపై రెసిడెన్షియల్ పర్మిషన్ కమర్షియల్ నిర్మాణం
- అక్రమ నిర్మాణాలకు కొమ్ము కాస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- జిహెచ్ఎంసి పరిధిలో కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండి
- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్

నిద్రమత్తులో ఉన్నత అధికారులు

- జిహెచ్ఎంసి కమిషనర్ సైతం అక్రమ నిర్మాణాలను పట్టించుకోని వైనం
- ఉన్నత అధికారుల నిర్లక్ష్యంతోనే భ్రష్టుపడుతున్న జిహెచ్ఎంసి పాలన






**సీతాఫలమండి ( ప్రశ్న న్యూస్)** సందిట్లో సడేమియా అన్న చందంగా తయారైంది సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమనిర్మాణాల పరిస్థితి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ నిర్మాణాలకు తావు లేకుండా పొందుపరిచిన చట్టం ఆ చట్టానికి అధికారులు, సిబ్బంది కలిసి తూట్లు పొడుస్తు అనధికారికంగా అదనపు అంతస్తుల నిర్మాణాలు ప్రోత్సహిస్తూ అంతులేని అక్రమ నిర్మాణాలు అండగా నిలుస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి పరిధిలో అక్రమనిర్మాణాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. నిర్మాణదారులు నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో సీతాఫలమండి, బౌద్ధ నగర్, మెట్టుగూడ, తార్నాక, అడ్డగుట్ట డివిజన్లలో 80శాతం నిర్మాణాలు అక్రమమేనన్న వాదనలు వినిపిస్తున్నాయి. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో చిలకలగూడ రహదారిపై టౌన్ ప్లానింగ్ అధికారుల చైన్ మెన్ ల కనుసైగల్లో భారీ అక్రమ నిర్మాణం జరుగుతున్న ఇప్పటివరకు నోటీసులు ఇవ్వలేదు అంటే అధికారులకు ఎంత మొత్తంలో మామూళ్లు అందాయో ఉన్నత అధికారులకే తెలియాలి. సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది.
అక్రమార్కులు ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో మునిగిపోతున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలు జరగకుండా చూసుకోవాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి అక్రమ నిర్మాణాలకు అజ్యం పోస్తున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు ఎలాంటి అనుమతి లేకుండా భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యదేచ్ఛగా అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జరుపుతుంటే ఉన్నత అధికారులు కూడా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఉన్నత అధికారులు చొరవ తీసుకుని అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సీఎం వద్ద మున్సిపల్ శాఖ అయిన భారీగా పెరిగిన అవినీతి..

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం మున్సిపల్ శాఖ సీఎం రేవంత్ వద్ద ఉంది. అయితే సాక్షాత్ ముఖ్యమంత్రి సారథ్యంలో నిర్వహిస్తున్న మున్సిపల్ శాఖలో అవినీతి మాత్రం గత బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో జోరుగా పెరిగిందని అధికారులకు ప్రభుత్వం ఏదైనా పర్లేదు అవినీతి ముఖ్యమైనట్టుగా మున్సిపల్ శాఖను పూర్తిగా భ్రష్టు పట్టించారు. గత బిఆర్ఎస్ పాలనలో మున్సిపల్ శాఖ పై అనేక అవినీతి అక్రమాల విమర్శలు ఉన్నాయి. అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ స్పందించలేదు పట్టించుకోలేదు దానితో ప్రజా ఆగ్రహానికి గురికావాల్సి వచ్చింది. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి దగ్గర ఉన్న మున్సిపల్ శాఖ అదే పరిస్థితి నెలకొన్నది మరి భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదా.? ఎందుకంటే పాలనలో అవినీతి అక్రమాలు తీవ్రస్థాయికి పెరిగిపోతే ప్రజలు సహించరని అసెంబ్లీ ఎన్నికలతో పాలకులకు అర్థం కావాలి కానీ అధికార గర్వం వాళ్లకు అర్థం కాకుండా చేస్తోంది. అందుకోసమే గత బీఆర్ఎస్ పాలకులకు అర్థం కాలేదు ప్రస్తుతం కాంగ్రెస్ పాలకులు కూడా అదే బాటలో వెళుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మరి ఇప్పటికైన ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి అక్రమాలను కట్టడి చేయాలంటే సీఎం వద్ద ఉన్న మున్సిపల్ శాఖనైనా గాడిలో పెట్టవలసిన పరిస్థితి ఏర్పడింది లేకుంటే అవినీతి మచ్చ ముఖ్యమంత్రికి పడే అవకాశం లేకపోలేదు.

# పొంగుతున్న డ్రైనేజీలు పట్టించుకోని మేనేజర్

- తార్నాక జలమండలిలో నిర్వహణ హస్తావ్యస్తాం
- తార్నాక రహదారిపై డ్రైనేజీ నిత్యం పొంగుడేనా
- మ్యాన్ హెూల్స్ నిర్వహణలో

నాసిరకం మామూళ్లు ఏ అధికారికి.?



**తార్నాక (ప్రశ్న న్యూస్)** తార్నాక జలమండలి అధికారుల సిబ్బంది బాధ్యతారాహిత్యం తీవ్ర స్థాయికి చేరింది. ఎక్కడపడితే అక్కడ మ్యాన్ హెూల్స్ నిర్వహణ హస్తవ్యస్తంగా మారింది. దానితో తార్నాక జలమండలి పరిధిలో ఎక్కడ పడితే అక్కడ డ్రైనేజీలు లీకై పొంగిపొర్లుతున్నాయి. తార్నాక చౌరస్తా నుండి లాలాపేట వరకు రహదారిపైనే ఎప్పుడు డ్రైనేజీ పొంగిపొర్లతునే ఉంటది. అయిన జలమండలి మేనేజర్ మాత్రం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని వాహనదారులు మండిపడుతున్నారు. దానితోపాటు మ్యాన్ హెూల్స్ నిర్వహణ పేరుతో మేనేజర్ కాంట్రాక్టర్లు కుమ్మక్కై నాసిరకం పనులు చేస్తున్నారని ఇలా అందిన కాడికి దండుకోవడం తార్నాక జలబండలి మేనేజర్ కు వెన్నతో పెట్టిన విద్యగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మ్యాన్ హెూల్స్ లో సిమెంట్ కలపకుండా కేవలం కాంట్రాక్టర్లు డస్టుతో చేస్తే సిబ్బంది మేనేజర్ కలిసి ఉన్నత అధికారులు సైతం పట్టించుకోకుండా ఎవరి వాటాలు వాళ్లకు అందడం వల్లే ఇలా రహదారిపైనే అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. తాజా కిచెన్ పక్క వీధిలో మ్యాన్ హెూల్ కవర్ వేసి పాత మాన్ హెూల్ కవర్ను అక్కడే వదిలిపెట్టి పోయారు సిబ్బంది. ఇలా వదిలిపెట్టడం వల్ల వాహనాదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేసిన జలమండలి అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా మారింది. జలమండలి అధికారుల నిర్లక్ష్యంతో అనేక సమస్యలు ఉన్నాయని ఇప్పటికైన తార్నాక జలమండలి మేనేజర్ డిప్యూటీ జియం, జిఎంలు స్పందించి ప్రజల సమస్యలు తీర్చాలని లేనిపక్షంలో జలమండలి కమిషనర్ స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

# మెట్రో సేవలకు అంతరాయం


## - రెడ్ లైన్‌లో రైళ్ల నిలిపివేత



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మెట్రో రైళ్లు మియాపూర్ – ఎల్బీ నగర్ మార్గంలో నిలిచిపోయాయి. సాంకేతిక కారణాలతోనే రెడ్ లైన్‌లో రైళ్లను నిలిపివేసినట్లుగా మెట్రో రైలు లోకో పైలట్లు చెబుతున్నారు. హైదరాబాద్ లో అసలే భారీ వర్షం కురియడంతో విపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో చాలా మంది రోడ్డు మార్గం ద్వారా కాకుండా మెట్రో రైళ్లను ఆశ్రయించారు. ఇంతలో రైళ్ల రాకపోకలు ఆగిపోవడంతో స్టేషన్లు అన్నీ ప్రయాణికులతో కిటకిటలాడాయి. అటు ఎల్బీ నగర్ మెట్రోలో ఎగ్జిట్ మెషిన్లు కూడా పని చేయడం లేదని ప్రయాణికులు వాపోయారు. దాంతో ప్రయాణికులు బయటకు వెళ్లలేకపోతున్నారు. అయితే, వెంటనే సమస్యను పరిష్కరించినట్లుగా ఎల్ అండ్ టీ మెట్రో రైలు సంస్థ ప్రకటించింది. ఓ చిన్న లోపం కారణంగా రైళ్లు నిలిచాయని ఆ సమస్యను 7 నిమిషాల్లోనే పరిష్కరించామని వెల్లడించింది. ఈ మేరకు ఎక్స్ ద్వారా ఓ ప్రకటన విడుదల చేసింది. "చిన్న అంతరాయం వేగంగా పరిష్కరించాం. హైదరాబాద్ మెట్రో రైలు సర్వీసులకు ఈ సాయంత్రం స్వల్ప అంతరాయం ఏర్పడింది. ఎంజీబీఎస్ వద్ద ట్రాన్స్ కో ఫీడర్ ట్రిప్పింగ్ అవ్వడం వల్ల ఈ సమస్య వచ్చింది. ఈ సమస్యను మా టీం 7 నిమిషాల్లోనే పరిష్కరించింది. మియాపూర్ వద్ద ఉన్న మరొక ఫీడర్‌కు కనెక్ట్ చేశాం. తద్వారా మెట్రో రైలు సర్వీసులు కాసేపట్లో ఇక యథావిధంగా నడుస్తాయి. మీకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. ప్రయాణికుల సౌకర్యమే మా మొదటి ప్రాధాన్యత" అని ఎల్ అండ్ టీ మెట్రో రైలు సంస్థ ఎక్స్‌లో ఓ ప్రకటన విడుదల చేసింది.

# తెలుగు రాష్ట్రాల నుంచి కేంద్రమంత్రులెవరు.?

## - కూటమి పార్టీలకు పదవులెన్ని.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేంద్రంలో మూడో సారి ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడుతోంది. గతంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వాలు ఏర్పడినప్పటికీ బీజేపీకి సంపూర్ణమైన మెజార్టీ ఉండేది. అందుకే మిత్రపక్షాలకు పెద్దగా ప్రాధాన్యం లభించేది కాదు. ఈ కారణంగా గత ప్రభుత్వంలో తెలుగు రాష్ట్రాల నుంచి ఒక్క కిషన్ రెడ్డి మాత్రమే కేంద్ర మంత్రిగా ఉన్నారు. ఏపీ నుంచి ఎవరూ లేరు. ఐదేళ్ల పాటు కేంద్ర మంత్రి లేని రాష్ట్రంగా ఏపీ ఉంది. కానీ ఈ సారి రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్ర మంత్రి వర్గంలో మంచి ప్రాధాన్యం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### - ఏపీ నుంచి రామ్మోహన్ నాయుడుకు చాన్స్ గ్యారంటీనా.?

కేంద్రంలో ఈ సారి తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించబోతోంది. కింగ్ మేకర్ తరహాలో ప్రభుత్వం నిలబడటానికి టీడీపీ మద్దతు కీలకం కావడంతో చంద్రబాబునాయుడు టీడీపీ కోసం కీలకమైన పదవుల్ని అడిగుతున్నారని ఢిల్లీ వర్గాలు చెబుతున్నా. లోక్ సభ స్పీకర్ పదవితో పాటు మూడు కేంద్రమంత్రి పదవుల్ని చంద్రబాబు అడుగుతున్నట్లుగా హస్తిన మీడియా వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. కేంద్రమంత్రి పదవులు వస్తే టీడీపీ నుంచి రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ వంటి పేర్లు ప్రముఖంగా తెరపైకి వచ్చే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇక జనసేన పార్టీ తరపున ఇద్దరు ఎంపీలు గెలిచారు. వారిలో ఒకరికి చాన్స్ వస్తే సీనియర్ అయిన మచిలీపట్నం ఎంపీ బాలశౌరికి అవకాశం లభిస్తుందని జనసేన వర్గాలు అంచనా వేస్తున్నాయి.

### - ఇక బీజేపీ తరపున పురందేశ్వరికి పదవి.?

ఇక బీజేపీకి కూడా ఆరు ఎంపీ స్థానాల్లో పోటీ చేసి మూడు చోట్ల విజయం సాధించింది. పురందేశ్వరి, సీఎం రమేష్, శ్రీనివాసవర్మ ఎంపీలుగా గెలిచారు. వీరిలో పురందేశ్వరి రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిగా కూడా ఉన్నారు. ఆమెకు హైకమాండ్ వద్ద మంచి పలుకుబడి ఉంది. అలాగే సీఎం రమేష్ కు కూడా ప్రధానమంత్రి వద్ద ప్రయారిటీ ఉంది. ఆయన కూడా కేంద్ర మంత్రి లో ఉండే అవకాశం ఉంది. అయితే టీడీపీ, జనసేనకు కూడా పదవులు ఇవ్వాల్సి ఉన్నందున బీజేపీ ముగ్గురు ఎంపీల్లో ఒక్కరికే చాన్స్ లభిస్తుందని రాజకీయవర్గాలు చెబుతున్నాయి.

### - తెలంగాణ నుంచి బీజేపీ సీనియర్ నేతలకు చాన్స్

ఈ సారి తెలంగాణ నుంచి కూడా ఒకరిద్దరికి అవకాశం లభించనుంది. ఇప్పటి వరకూ కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి ఉన్నారు.
ఆయన మరోసారి గెలిచారు. గెలిచిన వారిలో డీకే అరుణ మరో సీనియర్ నేతగా ఉన్నారు. బండి సంజయ్‌కు ప్రధానమంత్రి వద్ద పలుకుబడి ఉంది. ధర్మపురి అరవింద్ వరుసగా రెండో సారి గెలిచారు. వీరిలో ఒకరిద్దరికి కేంద్ర మంత్రి పదవులు లభించే అవకాశం ఉందని బీజేపీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఏపీ అసెంబ్లీ రద్దు

## - గవర్నర్ నోటిఫికేషన్ జారీ




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసి ఫలితాలు కూడా వెలువడ్డాయి. వైసీపీ ప్రభుత్వం స్థానంలో కొత్తగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాబోతోంది. దీంతో ఓవైపు ప్రభుత్వ ఏర్పాటు చర్యలు కొనసాగుతుండగా, మరోవైపు ప్రస్తుతం ఉన్న అసెంబ్లీని గవర్నర్ రద్దు చేశారు. కొత్త అసెంబ్లీ ఏర్పాటుకు వీలుగా ప్రస్తుతం ఉన్న అసెంబ్లీని రద్దు చేస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అధికారికంగా నోటిఫికేషన్ విడుదలైంది. ప్రతీ ఐదేళ్లకోసారి రాష్ట్రంలో అసెంబ్లీ పదవీకాలం ముగియగానే దాన్ని రద్దు చేసి కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులతో అసెంబ్లీని ఏర్పాటు చేయడం ఆనవాయితీ. దీని ప్రకారం ప్రస్తుత అసెంబ్లీని రద్దు చేశారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణస్వీకారం చేయించి కొత్త అసెంబ్లీని ఏర్పాటు చేస్తారు. దీంతో త్వరలో అసెంబ్లీ తొలి సమావేశాలు నిర్వహించబోతున్నారు. ఇందుకు వీలుగా గవర్నర్ ఆదేశాల మేరకు అసెంబ్లీ సచివాలయం చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలో గతంలో అసెంబ్లీ సమావేశాలు ఏకపక్షంగా జరిగేవి. దీనికి ప్రధాన కారణం రాష్ట్రంలో రెండు పార్టీలు మాత్రమే ప్రాతినిధ్యం కలిగి ఉన్నాయి. మూడో పార్టీ జనసేన తరఫున ఓ ఎమ్మెల్యే గెలిచినా ఆయన ఆ తర్వాత అధికార వైసీపీలోకి ఫిరాయించారు. ఈసారి మాత్రం నాలుగు పార్టీల సభ్యులు అసెంబ్లీలో దర్శనమివ్వబోతున్నారు. ఇందులో అధికార టీడీపీ, జనసేన, బీజేపీతో పాటు విపక్ష వైసీపీ సభ్యులు కూడా ఉండబోతున్నారు.

# కుక్కల ఖాతాలో మరో చిన్నారి బలి

- హైదరాబాద్ మియాపూర్‌లో దారుణం
- వీధికుక్కల దాడిలో ఆరేళ్ల చిన్నారి మృతి
- కిరాతకంగా దాడిచేసి చంపిన కుక్కలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ అంబర్‌పేటలో ఏడాదిన్నర క్రితం నాలుగేళ్ల బాలుడిని వీధికుక్కలు దారుణంగా చంపేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన అప్పట్లో సంచలనంగా మారగా హైకోర్టు సైతం జోక్యం చేసుకొని జీహెచ్ఎంసీకి నోటీసులు ఇచ్చింది. వీధి కుక్కల కట్టడికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని నోటీసుల్లో పేర్కొంది. అప్పటికప్పుడు కంటితుడుపు చర్యలు చేపట్టిన జీహెచ్ఎంసీ ఆ తర్వాత వీధి కుక్కల కట్టడి అంశాన్ని గాలి కొదిలేసింది. ఇటీవల కాలంలో నగరంలోని చాలా మంది వీధి కుక్కల దాడిలో గాయపడ్డారు. తాజాగా వీధి కుక్కల దాడిలో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయాడు. మియాపూర్ మక్తా మహబూబ్‌పేట్‌లో వీధి కుక్కలు దాడి చేసిన ఘటనలో ఆరేళ్ల చిన్నారి చనిపోయాడు. వివరాల్లోకి వెళిదే బస్తీకి చెందిన సాత్విక్ అనే ఆరేళ్ల చిన్నారి గత రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి కనిపించకుండాపోయాడు. బాలుడి కుటుంబ సభ్యులు రాత్రి వరకు చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకుండా పోయింది. అయితే బుధవారం ఉదయం స్థానికంగా ఉన్న ఓ నిర్మానుష్య ప్రాంతంలో చిన్నారి మృతదేహం కనిపించింది. స్థానికుల ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న మియాపూర్ పోలీసులు మృతేదహాన్ని పరిశీలించారు. బాలుడి ఒంటిపై కుక్కలు దాడి చేసిన ఆనవాళ్లు గుర్తించారు. పక్కనే డంపింగ్ యార్డ్ ఉండటంతో అక్కడ కుక్కలు ఎక్కువగా ఉంటాయని నిత్యం అవి దాడులు చేస్తాయని స్థానికులు చెబుతున్నారు. చిన్నారిని కూడా కుక్కలు దాడి చేసి చంపేశాయని అంటున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588